


Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 167 | గురువారం 11 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## ఇండిగోపై డీజీసీఏ ప్రత్యేక నిఘా...

- పర్యవేక్షణకు 8 మందితో బృందం
- తీవ్ర సంక్షోభం నేపథ్యంలో డీజీసీఏ కీలక నిర్ణయం
- సంస్థ విమాన సర్వీసులపై 10 శాతం కోత విధించిన కేంద్రం
- డిసెంబర్ 9 నుంచే కార్యకలాపాలు సాధారణ స్థితికి వచ్చాయన్న ఇండిగో సీఈఓ
- కొత్త నిబంధనలతో పైలట్ల కొరతే సంక్షోభానికి కారణం

అమరావతి - సూర్య వాస్తవం, డిసెంబర్ 10



విమాన సర్వీసుల్లో తీవ్ర అంతరాయాలతో ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) దృష్టి సారించింది. సంస్థ కార్యకలాపాలను నిశితంగా పర్యవేక్షించేందుకు 8 మంది సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక బృందాన్ని బుధవారం ఏర్పాటు చేసింది. ఈ బృందంలోని ఇద్దరు అధికారులు ఇండిగో కార్పొరేట్ ప్రధాన కార్యాలయంలోనే ఉంటూ రోజువారీ ప్రక్రియలను పరిశీలించి, లోపాలను గుర్తిస్తారని డీజీసీఏ తెలిపింది. కొత్త విమాన డ్యూటీ నిబంధనల కారణంగా తీవ్రమైన పైలట్ల కొరత ఏర్పడటంతో

- మిగతా 2లో..

## 'ఓటు చోరీ' వాగ్వివాదం

- చర్చకు రండి రాహుల్ సవాల్
- అమిత్ షా ఎదురుదాడి
- నిరసనగా ప్రతిపక్షాలు వాకౌట్

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, డిసెంబర్ 10



ఓటు చోరీ అంశంపై బుధవారం లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం జరిగింది. ఎన్నికల సంస్కరణలపై మంగళవారం నాటి చర్చ కొనసాగింపులో భాగంగా బుధవారం మాట్లాడిన హోంమంత్రి అమిత్‌షా ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ఇవిఎంలు, ఓటు చోరీ కారణం కాదని, ఆ పార్టీ నాయకత్వమే కారణమని అన్నారు. ఈ దశలో జోక్యం చేసుకున్న రాహుల్‌గాంధీ ఓటర్ల జాబితాల్లో అవకతవకలపై చర్చకు రావాలని సవాల్ చేశారు. దీంతో అమిత్ షా ఎదురుదాడికి దిగారు.

- మిగతా 2లో..

## తెలంగాణ స్టార్టప్‌ల కోసం
## స్టార్టప్‌లకు రూ.1000 కోట్లు...

- సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన
- హైదరాబాద్ టీ-హబ్‌లో 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్ ప్రారంభం
- రాష్ట్రంలో 100 యూనికార్న్ కంపెనీలు రావాలన్నదే లక్ష్యమన్న సీఎం రేవంత్
- స్టార్టప్‌లకు అండగా తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్త ప్రణాళిక
- ప్రొడక్ట్ ఆధారిత స్టార్టప్‌లపై దృష్టి పెట్టాలని సీఎం సూచన



హైదరాబాద్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 10

తెలంగాణలోని స్టార్టప్‌లకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సాహాన్ని ప్రకటించింది. స్టార్టప్‌ల అభివృద్ధి కోసం

- మిగతా 2లో..

## సాగు వ్యయం తగ్గించేలా
## అగ్రికల్చర్ ఎక్విప్‌మెంట్ బ్యాంక్...

- సీఎం చంద్రబాబు వినూత్న నిర్ణయం
- పత్తి కొనుగోళ్లలో సీసీఐ తీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసహనం
- ధరలు పడకుండా హార్వెస్టింగ్ ప్రక్రియలో రేషనలైజేషన్ విధానం
- ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగుకు ప్రోత్సాహం
- ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశం

అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 10



రాష్ట్రంలో రైతులపై సాగు వ్యయ భారాన్ని తగ్గించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తూ, ఆధునిక యంత్ర పరికరాలను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు 'అగ్రికల్చర్ ఎక్విప్‌మెంట్ బ్యాంక్' ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు

- మిగతా 2లో..



## టీటీడీలో మరో కుంభకోణం

- నకిలీ పట్టు వస్త్రాల పేరుతో రూ.55 కోట్ల మోసం

2లో

## మాట ఇచ్చాం...
## విద్యుత్ ఛార్జీలు పెంచం

- ప్రజలు మెచ్చేలా పాలన సాగాలని అధికారులకు సీఎం ఆదేశం
- అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్ సవరించాలని సూచన
- ప్రజలపై భారం వేయం, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని స్పష్టీకరణ
- గత ప్రభుత్వ నిర్వాకంతో ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని ఆవేదన
- రాష్ట్రంలోకి గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద కంపెనీలు వస్తున్నాయని వెల్లడి



అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 10

ప్రజలు మెచ్చే సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి, ప్రతి విభాగం పని చేయా లని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్‌ను సవరించడానికి కూడా వెనుకాడొద్దని సూచించారు. సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు, విభాగాధిపతులతో ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, సూపర్ సిక్స్ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై

- మిగతా 2లో..



## మీ మతంలో జరిగితే ఇలాగే స్పందిస్తారా?

- పరకామణి చోరీ చిన్నదన్న జగన్ వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ ఫైర్
- వైసీపీ హయాంలో తిరుమలలో భారీగా అవినీతి జరిగిందని ఆరోపణ
- హిందువులు మెజారిటీ వర్గం అనడం ఒక భ్రమ అని పవన్ వ్యాఖ్య
- అన్ని మతాలకూ చట్టం సమానంగా వర్తించాలని స్పష్టీకరణ

అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 10

తిరుమల పరకామణిలో జరిగిన చోరీని చిన్న దొంగతనం అని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ఇదే ఘటన మీ మతంలో జరిగి ఉంటే మీరు ఇలాగే స్పందిం చేవారా?" అని జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన, భారత రాజ్యాంగం అన్ని మతాలకు

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ఏపీకి 'జూమ్'...

- అమెరికా పర్యటనలో జూమ్ ఉన్నతాధికారులతో నారా లోకేశ్ భేటీ
- ఏపీలో ఆర్ అండ్ డి, ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- అమరావతి లేదా విశాఖను పరిశీలించాలని కోరిన లోకేశ్
- విశాఖలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటుపైనా చర్చలు

అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 10




ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్న ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా, ప్రముఖ వీడియో కమ్యూనికేషన్స్ సంస్థ 'జూమ్' ఉన్నతాధికారులతో శాన్ ఫ్రాన్సిస్కోలో సమావేశమయ్యారు. ఈ భేటీలో జూమ్ సంస్థ ప్రొడక్ట్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రెసిడెంట్

- మిగతా 2లో..

# ఇండిగోపై డీజీసీఏ ప్రత్యేక నిఘా...

(మొదటి పేజీ తరువాయి)

ఇండిగో గత కొద్ది రోజులుగా వేలాది విమానాలను రద్దు చేయడం, ఆలస్యంగా నడపడం తెలిసిందే. దీంతో దేశవ్యాప్తంగా ప్రధాన విమానాశ్రయాల్లో గందరగోళం నెలకొంది. ఈ సంక్షోభం నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన శాఖ ఇప్పటికే ఇండిగో నడపగల విమానాల సంఖ్యపై 10 శాతం కోత విధించింది. ఈ పరిణామాలను అసాధారణ పరిస్థితులుగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభివర్ణించారు. డిసెంబర్ 3 నుంచే పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి సీనియర్ అధికారులను కీలక విమానాశ్రయాలకు పంపినట్లు ఆయన 'ఎక్స్'లో తెలిపారు. మరోవైపు, ఇండిగో కార్యకలాపాలు డిసెంబర్ 9 నాటికే పూర్తిగా కుదుటపడ్డాయని సీఈఓ పీటర్ ఎల్బర్స్ నిన్న ప్రకటించారు. సంస్థ తిరిగి గాడిన పడిందని, ప్రస్తుతం 138 గమ్య స్థానాలకు రోజుకు 1,800కు పైగా విమానాలను నడుపుతున్నామని చెప్పారు. ఈ సమస్యకు దారితీసిన కారణాలపై అంతర్గత సమీక్ష ప్రారంభించామని ఆయన వెల్లడించారు.

# 'ఓటు చోరీ' వాగ్వివాదం

(మొదటి పేజీ తరువాయి)

సభలో తాను ఏం మాట్లాడాలన్నది ఎవరూ నిర్దేశించలేరని అన్నారు. కాగా, ఓటర్ల జాబితా నవీకరణ, అర్హత కలిగిన ఓటర్లను నిర్ధారించడం లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) జరుగుతోందని ఆయన చెప్పారు. ప్రతిపక్షాలు దీనిపై కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. 'మీరు గెలిచినప్పుడు ఓటర్ల జాబితాలు కచ్చితంగా ఉంటాయి. మీరు కొత్త దుస్తులు ధరించి ప్రమాణం చేస్తారు. కానీ బీహార్‌లో లాగా మీరు ఓడిపోయినప్పుడు ఓటర్ల జాబితాలో సమస్య ఉందని అంటారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు పని చేయవు' అని అమిత్ షా అన్నారు. 'ప్రతిపక్ష నాయకుడు 'ఓటు చోరీ' గురించి మాట్లాడారు. అయితే కొన్ని కుటుంబాలు తరతరాలుగా ఓటు దొంగలు' అంటూ పరోక్షంగా నెహ్రూ, ఇందిరాగాంధీ కుటుంబాలను ఆయన విమర్శించారు. ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాలు ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నాయన్న అమిత్ షా వ్యాఖ్యలపై స్పందించిన రాహుల్‌గాంధీ%౯% దేశ చరిత్రలో తొలిసారిగా ఎన్నికల కమిషనర్ల నియామకం కేంద్రం చేతుల్లోకి వెళ్లిపోయిందని విమర్శించారు. తాను మీడియా సమావేశంలో లేవనెత్తిన అంశాలపై చర్చకు రావాలని సవాల్ చేశారు. అమిత్ షా ఆందోళన చెందుతున్నారని, భయపడుతున్నారని అన్నారు. ఆ తరువాత కూడా అమిత్ షా ఎదురుదాడి కొనసాగింది. తాము అడిగిన ప్రశ్నలకు సమాధానాలివ్వకుండా ఆయన దాడికి దిగడంతో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. కాంగ్రెస్ సీనియర్ ఎంపి కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ.. నిష్పాక్షిక ఎన్నికల కోసం ఇసిని తీసుకొచ్చారని, అది ఇప్పుడు రాజకీయ ఒత్తిడి కారణంగా పక్షపాతంగా మారిపోయిందని విమర్శించారు. ఎస్ఐఆర్ అనేది ఎన్ఆర్‌సిలా బ్యాక్‌డోర్ వెర్షన్ అని ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఒవైసి విమర్శించారు. ఆర్ఎస్‌పి ఎంపి ఎన్‌కె ప్రేమచంద్రన్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ వల్ల మైనారిటీలు, జనాభాలోని బలహీనవర్గాలకు సామూహిక హక్కులు లేకుండా పోతున్నాయని అన్నారు. జెఎంఎం ఎంపి విజరు కుమార్ హన్స్‌డాక్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో జరిగిన లోపాల గురించి అనేక పార్టీలు సమాచారాన్ని సేకరించి ఎన్నికల సంఘాన్ని సంప్రదించాయని, కానీ ఎటువంటి చర్య తీసుకోలేదని విమర్శించారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఎంపి మియాన్ అల్తాఫ్ అహ్మద్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియలోని ప్రతి భాగం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవడానికి ప్రతి అడుగు వేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

# తెలంగాణ స్టార్టప్‌ల కోసం స్టార్టప్‌లకు రూ.1000 కోట్లు...

(మొదటి పేజీ తరువాయి)

రూ.1,000 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ నిధిని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో గూగుల్ వంటి పెద్ద సంస్థలుగా ఎదగాలని ఆయన స్టార్టప్‌లకు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో ఏర్పాటు చేసిన 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో స్టార్టప్‌ల వృద్ధికి అనువైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "1998లో ఇద్దరు స్నేహితులు కాలిఫోర్నియాలోని ఓ గ్యారేజ్‌లో ప్రారంభించిన స్టార్టప్, ఈరోజు ప్రపంచ దిగ్గజం గూగుల్‌గా నిలిచింది. అదే స్ఫూర్తితో మన స్టార్టప్‌లు కూడా ఎదగాలి" అని ఆయన అన్నారు. ప్రొడక్ట్ ఆధారిత, వినూత్నమైన స్టార్టప్‌లపై యువత దృష్టి సారించాలని సీఎం సూచించారు. గూగుల్, యాపిల్, అమెజాన్ వంటి సంస్థలు 20 ఏళ్ల క్రితం చిన్న స్టార్టప్‌లుగా మొదలై ఇప్పుడు బిలియన్ డాలర్ల కంపెనీలుగా మారాయని గుర్తుచేశారు. "హైదరాబాద్ కేవలం స్టార్టప్ హబ్‌గా మిగిలిపోకూడదు. ఇక్కడి నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యంలో స్టార్టప్‌లు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఈ హబ్ ఏర్పాటుతో రాష్ట్రంలో ఆవిష్కరణల వాతావరణం మరింత బలపడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్తంగా ఏఐ ఆధారిత స్టార్టప్‌లకు ప్రోత్సాహం, ప్రతిభను వెలికితీయడం, అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేయడం వంటి అంశాలపై పనిచేయనున్నాయి.

# ఏపీకి 'జూమ్'...

(మొదటి పేజీ తరువాయి)

వెల్చామి శంకరలింగం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ బావాతో లోకేశ్ చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వారికి వివరించారు. రాష్ట్రంలోని అమరావతి లేదా విశాఖపట్నంలో జూమ్ సంస్థ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డి), ఇంజనీరింగ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా లోకేశ్ వారిని కోరారు. అలాగే, విశాఖపట్నంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేసే అంశాన్ని కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యం కలిగిన మానవ వనరులు, అనుకూలమైన వ్యాపార వాతావరణం ఉందని లోకేశ్ వారికి తెలిపారు. ఈ సమావేశం వివరాలను ఆయన సోషల్ మీడియాలో పంచుకున్నారు.



# సాగు వ్యయం తగ్గించేలా అగ్రికల్చర్ ఎక్విప్‌మెంట్ బ్యాంక్...

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను ఆదేశించారు. ధాన్యం, పత్తి, మిర్చి సహా వాణిజ్య పంటల కొనుగోళ్లపై బుధవారం సచివాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శాస్త్రీయ విధానంలో పంటల ప్రణాళిక, ఆధునిక యంత్రాలు, డ్రోన్ల వినియోగం ద్వారా సాగు ఖర్చును గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్‌ను ప్రారంభించి, అందులో అందుబాటులో ఉన్న పరికరాల వివరాలను పొందుపరచాలని సూచించారు. ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు ఉండాలని, వరికి ప్రత్యామ్నాయంగా రాగులు, జొన్నలు, సజ్జల వంటి చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు.

**ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష**

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు సీఎంకు వివరించారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు 2,606 కొనుగోలు కేంద్రాల ద్వారా 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. రైతులకు 7.39 కోట్ల గోనె సంచులు అందుబాటులో ఉంచామని, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రూ.4,085 కోట్లు చెల్లించామని వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 32 శాతం అధికమని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సీఎం, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఎన్డీఏ ప్రజాప్రతినిధులంతా కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు భరోసా ఇవ్వాలని సూచించారు. రబీ సీజన్‌లో ప్రజలు తినే వరి రకాల సాగుతో పాటు వాటి కొనుగోలు, అంతర్జాతీయ మార్కెటింగ్‌పై దృష్టి సారించాలని అధికారులకు స్పష్టం చేశారు.

**సీసీఐ తీరుపై సీఎం అసహనం**

రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'కపాస్ కిసాన్' యాప్ ద్వారా స్లాట్ల కేటాయింపులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీసీఐ అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి పత్తి కొనుగోలు చేసే విషయంలో అనవసర ఇబ్బందులు సృష్టించవద్దని హెచ్చరించారు. ఈ సమస్యలపై వెంటనే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని అధికారులకు సూచించారు.

**వాణిజ్య, ఉద్యాన పంటలపై దృష్టి**

మిర్చి వంటి పంటలకు మెరుగైన మార్కెట్ కల్పించేందుకు విశ్లేషణా సంస్థలతో సమన్వయం చేసుకోవాలని సీఎం అన్నారు. ధరలు ఒక్కసారిగా పడిపోకుండా వాణిజ్య పంటల హార్వెస్టింగ్ ప్రక్రియలో 'రేషనలైజేషన్' విధానాన్ని పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. దీనివల్ల దశలవారీగా పంట మార్కెట్‌కు వచ్చి గిట్టుబాటు ధర లభిస్తుందని వివరించారు. అరటి, నిమ్మ వంటి ఉద్యాన పంటల కొనుగోలుదారులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో 45,420 హెక్టార్లలో సాగవుతున్న సుబాబుల్ రైతులకు మార్కెట్‌కు అనుగుణంగా ధర దక్కేలా చూడాలన్నారు. రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన ఉల్లి పంటకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# టీటీడీలో మరో కుంభకోణం

## - నకిలీ పట్టు వస్త్రాల పేరుతో రూ.55 కోట్ల మోసం

**తిరుమల - సూర్య వాస్తవం, డిసెంబర్ 10:**

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో మరో కుంభకోణం బయటపడింది. దాతలకు, వేద ఆశీర్వచనంలో పాల్గొనే యాత్రికులు, ముఖ్య అతిథులకు ప్రత్యేక దర్శనం సందర్భంగా అందించే 'పట్టు సరిగ దుప్పట్టా' (ఉత్తరీయాలు) కొనుగోలులో దశాబ్దకాలంగా భారీ మోసం జరిగినట్లు టిటిడి విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగం ఇటీవల గుర్తించింది. పట్టు శాలువాలకు బదులుగా పాలిస్టర్ దుప్పట్టాలను సరఫరా చేసి రూ.55 కోట్ల మేర మోసం జరిగినట్లు గుర్తించి టిటిడి పాలకమండలికి ఈ మేరకు నివేదికను అందించింది.

టెండర్ నిబంధనల ప్రకారం ప్రతి దుప్పట్టా వంద శాతం స్వచ్ఛమైన మల్బరీ పట్టుతో, 20/22 డెనియర్ సిల్క్ నూలుతో తయారు చేయాలి, కనీసం 31.5 డెనియర్ కౌంట్ కలిగి ఉండాలి. ప్రతి ఉత్తరీయంపై ఒకవైపు సంస్కృతంలో, మరొక వైపు తెలుగులో 'ఓం నమో వెంకటేశాయ' అనే పేరు, శంఖు, చక్ర నామాలు ముద్రించబడి ఉండాలి. సరఫరా అయిన ఉత్తరీయాలు పట్టు కాదని విజిలెన్స్ తనిఖీల్లో తేలింది. ఈ ఉత్తరీయాలను నగరికి చెందిన విఆర్ఎస్ ఎక్స్‌పోర్ట్ అనే సంస్థ టిటిడికి సరఫరా చేస్తోంది. ఈ సంస్థ చాలా ఏళ్లుగా టిటిడికి వివిధ రకాల వస్త్రాలను సరఫరా చేస్తోంది. విఆర్ఎస్ ఎక్స్‌పోర్ట్, దాని అనుబంధ సంస్థలు 2015-2025 మధ్యకాలంలో టిటిడికి దాదాపు రూ.54.95 కోట్ల విలువైన వస్త్రాలను సరఫరా చేసిందని విజిలెన్స్ నివేదికలో తేలింది. దీంతో పట్టువస్త్రాల శాంపిల్స్‌ను బెంగళూరు, ధర్మవరంలోని సెంట్రల్ సిల్క్ బోర్డ్ ప్రయోగశాలలకు పంపగా రెండు ల్యాబ్స్ కూడా వాటిని వంద శాతం పాలిస్టర్‌గా తేల్చాయి. తప్పనిసరిగా ఉండాల్సిన పట్టు హెూలోగ్రామ్ ట్యాగ్ కూడా వాటిపై లేదని గుర్తించింది. బాధ్యులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని టిటిడి చైర్మన్ వెల్లడించారు. తదుపరి విచారణను ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు తెలిపారు.

# మీ మతంలో జరిగితే ఇలాగే స్పందిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

సమానంగా వర్తిస్తుందని ఉద్ఘాటించారు. ఇస్లాం, క్రైస్తవ మతాలకు ఒకలా.. హిందూ మతానికి మరోలా నిబంధనలు ఉండవనని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో తిరుమలలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఆ అక్రమాలన్నీ ఇప్పుడు బయటపడుతున్నాయని అన్నారు. ఇటీవల పట్టు శాలువాల పేరుతో పాలిస్టర్ వస్త్రాలు సరఫరా చేసిన కుంభకోణం వెలుగులోకి వచ్చిందని గుర్తుచేశారు. తిరుమలలో జరిగిన అన్ని అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించిందని తెలిపారు.

ఈ సందర్భంగా హిందూ సమాజంపై జరుగుతున్న వివక్ష గురించి ఆయన ప్రస్తావించారు. "హిందువులు మెజారిటీ అనడం ఒక భ్రమ. కులం, మతం, భాష, ప్రాంతాల వారీగా హిందువులు విడిపోయి ఉన్నారు" అని పవన్ వ్యాఖ్యానించారు. హిందూత్వంపై విమర్శలు వస్తే సెక్యులరిజం అంటారని, అదే ఇతర మతాలపై వ్యాఖ్యలు చేస్తే ఆయా మతాల వారంతా ఏకమవుతారని అన్నారు. తమిళనాడులో ఓ న్యాయమూర్తి హిందూ సమాజ హక్కులను కాపాడేలా తీర్పు ఇస్తే, డీఎంకే ప్రభుత్వం ఆయనపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టడాన్ని పవన్ తప్పుబట్టారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఒక ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి, అన్ని ఆలయాలను దాని పరిధిలోకి తీసుకురావాలని ఆయన తన డిమాండ్‌ను పునరుద్ఘాటించారు.

# మాట ఇచ్చాం... విద్యుత్ ఛార్జీలు పెంచం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో సమీక్షించారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి రెండు త్రైమాసికాల ఫలితాలను విశ్లేషించి, రాబోయే త్రైమాసికాలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "ప్రజల పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే పరిస్థితి ఉండకూడదు, ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు చేరాలి. ఫైళ్లు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. ఇకపై డేటా ఆధారిత పాలన (డేటా డ్రివెన్ గవర్నెన్స్) దిశగా ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు.

గత పాలకుల నిర్వాకం వల్ల 'ఏపీ బ్రాండ్' దెబ్బతిందని, అభివృద్ధి ఆగిపోయి, రాష్ట్రం అప్పుల పాలైందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గత ప్రభుత్వ విధానాలతో కేంద్రం ఏకంగా నిబంధనలనే మార్చేసింది. ఆగిపోయిన కేంద్ర పథకాలను తిరిగి పునరుద్ధరించాం. ఇప్పుడు రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని అన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు, భారీ పెట్టుబడులకు మైక్రోసాఫ్ట్ సంసిద్ధత వంటి పరిణామాలతో ఏపీ నాలెడ్జ్ ఎకానమీగా మారుతోందని తెలిపారు.

**విద్యుత్ కొనుగోలు ఛార్జీలను తగ్గిస్తాం**

ఈ సందర్భంగా విద్యుత్ ఛార్జీలపై సీఎం కీలక ప్రకటన చేశారు. ప్రజలపై భారం మోపే ప్రసక్తే లేదని, విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదని తేల్చిచెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.5.19 నుంచి రూ.4.92కి తగ్గించామని, రాబోయే ఐదేళ్లలో దీన్ని రూ.4కి తగ్గించడమే లక్ష్యమని వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

# అధికారులూ.. ఆలోచనా విధానం మార్చుకోండి

- అధికారుల్లో ప్రతికూల ఆలోచనలు వీడాలన్న సీఎం చంద్రబాబు
- పనితీరుతో పాటు ప్రవర్తన కూడా ముఖ్యమని వ్యాఖ్య
- జనవరి 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లో ఉండాలన్న ముఖ్యమంత్రి
- రెవెన్యూ, దేవాదాయ శాఖల పనితీరు మెరుగుపడాలని సూచన

**అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 10**



ప్రభుత్వ అధికారులు ప్రతికూల ఆలోచనలను వీడి, సానుకూల దృక్పథంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం పని, ఫలితమే కాకుండా ప్రజలతో వ్యవహరించే శైలి కూడా ముఖ్యమని ఆయన హితవు పలికారు. బుధవారం అమరావతిలో శాఖాధిపతులు (హెచ్ ఓడీలు), కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం ఏదైనా ఆదేశం జారీ చేసినప్పుడు కొందరు అధికారులు దానిని ఎలా అమలు చేయకూడదు అనే కోణంలో ఆలోచిస్తున్నారని, ఈ పద్ధతి మారాలని చంద్రబాబు అన్నారు. "ప్రభుత్వంలో ఏ స్థాయి అధికారి అయినా పాజిటివ్ ఆలోచనలతో పనిచేయాలి. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి. ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించే విధానాన్ని అలవర్చుకోవాలి" అని ఆయన సూచించారు.

ముఖ్యంగా దేవాదాయ, రెవెన్యూ శాఖల్లో ఇంకా చాలా మార్పులు రావాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరుమలలో తెచ్చిన మార్పులు, దేవాదాయ శాఖ పరిధిలోని ప్రతి ఆలయంలోనూ కనిపించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సేవలను మరింత వేగవంతం చేసేందుకు, జనవరి 15వ తేదీ నాటికి అన్ని శాఖల సేవలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని డెడ్‌లైన్ విధించారు. రాబోయే మూడు నెలల్లో అన్ని విభాగాలు ప్రజల్లో 80 శాతానికి పైగా సంతృప్తి స్థాయిని సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. "ప్రజలు సంతృప్తిగా లేకపోతే మనం బంగారం ఇచ్చినా ప్రయోజనం ఉండదు. మంత్రులు, అధికారులు కలిసికట్టుగా పనిచేస్తే మూడు నెలల్లోనే విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చు" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## నినాదంగా అవినీతి అంతం



**భా**రతదేశంలో అవినీతి అన్ని రంగాల్లో, అన్ని రకాల సేవల్లో పేరుకుపోయింది. రేషన్ కార్డ్ పొం దడం నుంచి పరిశ్రమల స్థాపన వరకు అన్నిచోట్ల చేయి తడపాల్సిన దుస్థితి ఏర్పడింది. చిన్న చిన్న పనులు చేసే కాంట్రాక్టర్లకు తమ పనులు జరగాలంటే అవినీతి అనే ఆయుధాన్ని ఉపయోగించాల్సిందే. ప్రభుత్వ సేవలందించే ఉద్యోగులు.. వారి సేవలు పొందే ప్రజల మధ్య అవినీతి రాజ్యమేలుతుంది.ప్రభుత్వం ఉచితంగా అందించే విద్య, వైద్య సేవల్లోనూ లంచం ఇవ్వందే పనులు జరగడం లేదు.

అవినీతికి పాల్పడిన అధికారులను శిక్షించే చట్టాలు ఉన్నప్పటికీ, హెచ్చరికలు చేస్తున్నప్పటికీ సమాజంలో అవినీతి మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. అవినీతి, అధికారం ఒకే నాణేనికి రెండు ముఖాలుగా మారిపోయాయి. ప్రపంచమంతటా పేరుకున్న అవినీతి, దాని నిర్మూలనకు ఉన్న చట్టాలపై కనీస అవగాహన, తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం జరుగుతుంది. 2003, అక్టోబర్ 31న ఐక్యరాజ్యసమితి అవినీతి వ్యతిరేక ఒప్పందాన్ని ఆమోదించింది. దానిపై సమితిలోని 190 సభ్యదేశాలు సంతకాలు చే యడంతో ప్రపంచంలో అవినీతిపై పోరాటాన్ని చట్టపరమైన విధిగా పరిగణించడం మొదలైంది.ఇదే సదస్సులో ప్రతి ఏడాది డిసెంబర్ 9న ప్రపంచవ్యాప్తంగా 'అవినీతి వ్యతిరేక దినోత్సవం' జరపాలని ఐరాస నిర్ణయించింది. ప్రపంచంలో అవినీతి లేని దేశం, రం గం లేకపోవడాన్ని ఊహించలేం. అవినీతి అనేది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక క్యా న్సర్ ముప్పుగా మారింది. పేదల అభివృ ద్ధి కోసం అమలుచేసే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు అందని స్థితి నెలకొన్నది. వారి అభివృద్ధి కోసం అమలు చేసిన పథకాల్లో అవినీతి ఉన్న కారణంగా ఆశించిన ఫలితాలు రావడం లేదు. పేదవర్గాల జీవన ప్రమాణాలు, కొనుగోలు శక్తి పెరగక 'సామాన్యుని సాధికారిత' అనేది ఒక కలగానే మిగిలిపోతున్నది.అవినీతి నిర్మూలనకు వ్యతిరేకంగా మన దేశంలో ప్రభుత్వాలు, ఎన్జీఓలు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా అవినీతి వ్యతిరేక పోరాటాలు చేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. ఈ ఏడాది అవినీతి సూచీలో భారత్ ర్యాంకు మరింత దిగజారడమే దీనికి ఉదాహరణ. ప్రపంచ దేశాల అవినీతి సూచీలో భారత్ స్థానం అంతకంతకూ దిగజారుతుండడం ఆందోళన కలిగించే అంశమని చెప్పొచ్చు.ప్రభుత్వ స్థాయిలో అవినీతి ఏ మేరకు రాజ్యమేలుతుందనేది నిపుణులు, వ్యాపారవేత్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని 'ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్' అనే సంస్థ సున్నా నుంచి 100 పాయింట్లను కేటాయిస్తుంది. సున్నా అయితే అవి నీతి ఎక్కువని, 100 అంతకంటే ఎక్కువగా ఉంటే అవినీతి రహితమని పేర్కొంటుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ట్రాన్స్‌పరెన్సీ ఇం టర్నేషనల్ సంస్థ వెల్లడించిన అవినీతి సూచీకి సంబంధించి 180 దేశాలపై సర్వే నిర్వహించింది.ఈ అధ్యయనంలో భారత్ 38 పాయింట్లతో 96వ స్థానంలో నిలిచింది. 2023లో 39 పాయింట్లతో 93వ స్థానంలో ఉంటే, 2022లో 40 పాయింట్లతో 85వ స్థానంలో నిలవడం గమ నార్హం. తాజాగా భారత్ 96వ స్థానంలో ని లవడం చూస్తుంటే దేశంలో అవినీతి ఏ మేర రాజ్యమేలుతుందనేది అర్థమవుతుంది. అవినీతి చిన్నగా మొదలై ఏడు తలల విషనాగులా మారిపోయింది. ఒక్క భారత దేశంలోనే అవినీతి పుట్టలు కోకొల్లలుగా ఉన్నాయి. ముఖ్యంగా రాజకీయాల్లో ఉ న్నంత అవినీతి మరెక్కడా లేదు. అవినీతి అడ్రస్ రాజకీయాలే. ఇది ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంది. కనీస మౌలిక వస తులు కూడా ఇవ్వకుండా రోజు రోజుకూ బీదవారిగా మార్చేస్తుంది. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకూ.. దేశాల నుం చి విదేశాల వరకూ అన్ని చోట్లా అవినీతి పంజా విసురుతూనే ఉంది.అవినీతి వల్ల మానవహక్కుల ఉల్లంఘన జరుగుతుంది. దీనితో నేరాలు పెరుగుతున్నాయి. పేదరికంలో ఉన్న దేశాల్లో అవినీతి తక్కువగానే ఉన్నప్పటికీ.. అభివృద్ధి చెందుతున్న దేశా ల్లో అవినీతి మాత్రం ఎక్కువగానే ఉంటుం ది. ఒకప్పుడు లంచం తీసుకోవడాన్ని అడ్డుకునే జనం మొన్నటి ఎన్నికల్లో జనం ఏ పార్టీ ఎక్కువ ముట్టజెప్పుతుందో ఆ పార్టీకి మాత్రమే ఓటు వేస్తామని బహిరంగంగా ప్రకటించింది.మరి పార్టీలు కూడా గెలిచాకా ప్రజలకు కష్టపడి సంపాదించుకునే విధానాన్ని మార్చి ఉచితాలను అందిస్తుం ది. దీంతో ఉచితాలకు జనం మరుగుతున్నారు. ఇంతటి తెగింపుకు రావడానికి భా రతదేశంలో పెరిగిపోతున్న అవినీతి మాత్ర మే కారణం. ఒక ఉద్యోగం కొన్న ఉద్యోగి, లంచంతో పని జరిపించుకున్న సామాన్యుడు ఇలా ప్రతి ఒక్కరూ తమ హక్కును కాలరాసి అవినీతి వైపు మొగ్గుచూపుతూనే ఉన్నారుఅదే హక్కుగా భావిస్తున్నారు. ప్ర భుత్వం, ప్రైవేటు ఇలా ఏ రంగం చూసుకు న్నా డబ్బులు ఇవ్వనిదే పని జరగని స్థాయి కి చేరుకుంది. ప్రభుత్వ నిధులు, పాలసీలు, పథకాలు అల్లంత దూరాన ఆగిపోతున్నా యి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే పలు అభివృధి సంక్షేమ పథకాల అమలులో జరుగుతున్న కుంభకోణాలు అవినీతికి అడ్డాగా మారి అభివృద్ధిని అడ్డుకుంటుందనడంలో సందేహం లేదు.అవినీతిని అంతమొందించేందుకు నీతి నిజాయితీ అనే ఉద్యమానికి నడుం కట్టా లి. అవినీతికి వ్యతిరేకంగా దేశంలోని ప్రతి కుటుంబం ఒక యూనిట్‌గా మారాలి. నీతి, నిజాయితీ, మానవీయ విలువలు వంటి అంశాలను పాఠశాల, కళాశాలల స్థాయిలో పాఠ్యాంశంగా చేర్చాలి. అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసేలా విద్యార్థులకు అవగాహన కలిగించాలి. యువత లో అవినీతి నిర్మూలన చట్టాల మీద సదస్సులు, సమావేశాలు నిర్వహించాలి. నీతి నిజాయితీతో చట్టబద్ధంగా విధులు నిర్వర్తించే ఉద్యోగులను అవార్డులతో సత్కరిం చాలి.ప్రజల్లో ప్రశ్నించే తత్వం.. పాలకుల్లో, అధికారుల్లో జవాబుదారీతనం, పారదర్శకత పెరిగినప్పుడే అవినీతి అంతమయ్యే అవకాశముంటుంది. ప్రభుత్వ రంగ సంస్థ లు విడుదల చేస్తున్న నిధులు..

పనితీరును పారదర్శకంగా చూపగలిగితే కొంత మేర అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చు. ప్రతీ పౌ రుడికి ఆయుధమైన సమాచార హక్కు చట్టాన్ని మరింత పటిష్టం చేసి అవినీతికి పాల్పడుతున్న అధికారులు, వ్యవస్థకు సం బంధించిన సమాచారాన్ని సేకరించి కోర్టులలో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖ లు చేసే అవకాశాన్ని మరింత వేగవంతం చేయాలి.అవినీతి నిర్మూలనను ప్రతి పౌ రుడు ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరముంది. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు అనేది వదిలిపెట్టి ప్రతీ పౌరు డు చైతన్యం ప్రదర్శించి అవినీతిని పారద్రోలేందుకు ఉద్యమం చేయాలి. అవినీతి నిర్మూలన చట్టాలపై అవగాహన పెంచుకొని దేశాన్ని, రాష్ట్రాలను అవినీతి రహితం గా మార్చుకుందాం. ప్రభుత్వం, పౌరసమాజం, మహిళా శక్తి, యువత, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా ఉద్యమించి అవినీతి ర హిత భారత్ నిర్మాణానికి పాటుపడదాం.

# ఇండిగోకు కేంద్రం షాక్...

**ముంబై – సూర్య వాస్తవం**

ఇటీవల 2 వేలకు పైగా విమానాలు రద్దు కావడంతో తలెత్తిన సంక్షోభం దృష్ట్యా.. కేంద్రం ఇండిగో సంస్థకు భారీ షాక్ ఇచ్చింది. ఇండిగో సంస్థ 10 శాతం విమానాలను తగ్గించాలని కఠిన ఆదేశాలు జారీ చేసింది. దీంతో రోజుకు 200 ఇండిగో విమానాలు నిలిచిపోను న్నాయి. అయినప్పటికీ.. అన్ని మార్గాల్లో తమ సర్వీసులను కొనసాగిస్తామని ఇండిగో ప్రకటించింది.దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో సంస్థకు సంబంధించి.. ఇటీవల నెలకొన్న సంక్షోభం ఇప్పుడిప్పుడే సద్దుమణిగిపోతోంది. పూర్తి స్థాయిలో కార్యకలాపాలను సాగించేందుకు.. అన్ని రకాలుగా కృషి చేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఇక వేలాది విమానాలు రద్దు కావడం వల్ల.. వేల మంది ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడటం, కేంద్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ.. కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇటీవల 2000కు పైగా విమానాలు రద్దు కావడంతో తలెత్తిన తీవ్ర సంక్షోభం వేళ.. కేంద్ర పౌరవిమానయాన శాఖ.. ఇండిగో సంస్థపై కొరఢా ఝుళిపించింది. ఇండిగో సంస్థ తమ మొత్తం కార్యకలాపాల్లో 10 శాతం తగ్గించుకోవాలని కేంద్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది కొద్ది రోజులుగా ఇండిగో విమానాలు భారీ సంఖ్యలో రద్దు కావడం, ఆలస్యం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనికి ప్రధానంగా సిబ్బంది రోస్టర్ నిర్వహణలో లోపాలు.. కొత్త ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ నిబంధనలకు అనుగుణంగా.. ఇండిగో సంస్థ తమ షెడ్యూల్‌ను మార్చుకోకపోవడం కారణమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు.. స్వయంగా పార్లమెంటు వేదికగా ప్రకటన చేశారు. ఇండిగో సంస్థ కార్యకలాపాలను మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావడానికి.. విమానాల రద్దులను తగ్గించడానికి ఈ 10 శాతం సర్వీసుల కోత అవసరమని





పౌర విమానయాన మంత్రిత్వ శాఖ భావించింది. అయితే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) మాత్రం.. మొదట్లో 5 శాతం సర్వీసుల కోత విధించాలని నిర్ణయించగా.. తాజాగా విమానయాన మంత్రిత్వ శాఖ మాత్రం దాన్ని 10 శాతానికి పెంచింది.ఇండిగో సంస్థ.. రోజుకు దాదాపు 2200 విమానాలను నడుపుతుంది. తాజా 10 శాతం తగ్గింపు వల్ల.. 200కు పైగా విమానాలు రద్దు కానున్నాయి.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలను పాటించాలని ఆదేశిస్తూ.. ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌ను మంత్రిత్వ శాఖ కార్యాలయానికి పిలిపించారు.కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశించిన 10 శాతం సర్వీసుల కోతకు తాము కట్టుబడి ఉన్నామని.. ఇండిగో సంస్థ ఎక్స్ వేదికగా ఒక ప్రకటన చేసింది. ఈ 10 శాతం విమానాలు నడవకపోయినా.. ఇండిగో సంస్థ తన అన్ని గమ్యస్థానాలను మునుపటిలాగే కవర్ చేస్తుందని తెలిపింది.కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఇండిగో సంస్థకు పలు ఆదేశాలు జారీ చేసింది. విమాన టికెట్ ధరలపై పరిమితిని పాటించడం.. విమాన ప్రయాణికుల సౌకర్యం కోసం చర్యలు తీసుకోవడం.. డిసెంబర్ 6వ తేదీ వరకు ప్రభావితమైన విమానాలకు 100 శాతం రీఫండ్‌లు పూర్తి అయ్యాయని ఇండిగో ధృవీకరించింది. మిగిలిన రీఫండ్‌లు, లగేజీని అప్పగించే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కఠినమైన సూచనలు జారీ చేశారు.ఈ విషయంలో దర్యాప్తు ప్రారంభించి విమానయాన సంస్థ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పార్లమెంట్‌లో ప్రకటించారు.

దర్యాప్తులో తేలిన విషయం ఆధారంగా ఇండిగో సంస్థపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మరోవైపు.. ఈ సంక్షోభం నుంచి బయటపడడానికి తమ కార్యకలాపాలు ఇప్పుడు గాడిన పడుతున్నాయని ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ అంతకుముందు ట్వీట్ చేసినప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

# ఇంకా పదవెప్పుడు



**విజయవాడ – సూర్య వాస్తవం**

మెగా బ్రదర్ నాగబాబుకి మంత్రి పదవి ఇస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించి ఏడాది అయింది. పోయిన సంవత్సరం సరిగ్గా ఇదే రోజున అంటే 09.12.2024 న ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో పార్టీ అధికారిక లెటర్ హెడ్ పై ఈ ప్రకటన చేశారు. అప్పటికి ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల్లో ఒకటి టీడీపీ, ఒకటి జనసేన, మరొకటి బీజేపీ తీసుకుంటాయని ప్రచారం జరిగింది. వాటిలో టీడీపీ నుండి బీద మస్తాన్ రావు, బీజేపీ నుండి ఖీ. కృష్ణయ్య, జనసేన నుండి కొణిదెల నాగబాబు అని అందరూ ఫిక్స్ అయ్యారు.అనూహ్యంగా టీడీపీ నుండి మరోపేరు సాన సతీష్ పేరు సీన్ లోకి రావడం తో టీడీపీ రెండు ఎంపీ స్థానాలు తీసుకొంది. సాన సతీష్ రాజ్యసభ సీటు వెనుకాల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ఆశీస్సులు ఉన్నాయన్న ప్రచారం గుప్పుమంది. జగన్ హయాంలో చంద్రబాబు జైలు కి వెళ్ళినప్పుడు ఢిల్లీ వ్యవహారాల్లో లోకేష్ కి అండగా సాన సతీష్ ఉన్నారని అందుకే ఆయనకీ ఆ పదవి దక్కింది అని టీడీపీ లో చాలామంది గుసగుసలాడారు. ఇక నాగబాబు కి రాజ్యసభ సీటు ఖాళీ లేకపోవడం తో ఆయనను మంత్రిమండలి లోనికి తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా లిఖిత పూర్వకం గా ప్రకటించారు. అయితే అది ఇప్పటికీ ఆచరణ లోనికి మాత్రం రాలేదు2019-24 మధ్యలో జనసేన లో నాగబాబు కీలక పాత్ర పోషించారు. 2019 ఎన్నికల్లో నరసాపురం నుండి ఎంపీ గా పోటీ చేసి అప్పటి వైసీపీ ఎంపీ అభ్యర్థి రఘు రామ కృష్ణం రాజు చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ నిరాశ చెందకుండా 2024 వరకూ పార్టీ తరపున కీలకం గా ఉంటూ వచ్చారు. 2024, ఎన్నికల్లో నరసాపురం నుండి పోటీ చేద్దాం అనుకుంటే అది కూటమి కోసం త్యాగం చెయ్యాల్సి వచ్చింది. అనకాపల్లి నుండి పోటీ అనుకున్నా చివరి క్షణం లో అది బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ కోసం వదిలిపెట్టాల్సి వచ్చింది. మధ్యలో ఎమ్మెల్యే గా పోటీ చేద్దాం అనుకున్నా అదికూడా కుదరలేదు. దానితో రాజ్యసభ కు పంపుదామని పవన్ భావించారు. కానీ అదికూడా సాన సతీష్ కోసం వదలాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వరుసగా నాగబాబుకి హ్యాండ్ ఇస్తూ ఉండడం పై అభిమానుల్లో ఏర్పడ్డ అసంతృప్తి ని చల్లార్చడానికి ఎన్నడూ లేని విధంగా రాజ్యసభ అభ్యర్థుల ప్రకటన లో భాగం గానే నాగబాబు కి మంత్రి పదవి అంటూ చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చారు. కానీ ఏడాది దాటినా అది ప్రకటన లానే ఉండిపోయింది. అయితే ఆయన్ను ఎమ్మెల్సీ ని చేసి శాసన మండలి కి పంపారు.ఏపీ క్యాబినెట్ లో ప్రస్తుతం ఒక్క ఖాళీనే ఉంది. దానిని నాగబాబు తో భర్తీ చెయ్యాలని చంద్రబాబు అనుకున్నా చివరి నిముషం లో జన సేనాని పవన్ కళ్యాణ్ పునరాలోచన లో పడ్డారని జనసేన వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే జనసేన నుండి పవన్ కళ్యాణ్, కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్ మంత్రులు గా ఉన్నారు. వీరిలో పవన్, దుర్గేష్ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. ఇప్పుడు నాగబాబు కి మంత్రి పదవి అంటే ఉన్న నాలుగు మంత్రి పదవుల్లో మూడు ఒకే సామాజిక వర్గానికి ఇచ్చినట్టు అవుతుంది. దానివల్ల జనసేన కు పూర్తిగా కులముద్ర పడిపోయే అవకాశం ఉంటుందని ప్రత్యర్థులకు ఆ అవకాశం ఇవ్వడం ఎందుకు అనేది పవన్ కళ్యాణ్ ఆలోచన గా చెబుతుంటారు ఎనలిస్ట్ లు.ఒకానొక సందర్భంలో పవన్ కూడా ఇండైరెక్ట్ గా ఇదే మాట చెప్పే ప్రయత్నం కూడా చేశారు. దానితో నాగబాబుకు మంత్రి పదవి అనేది రియాలిటీ కి దూరంగా ఉండిపోయింది. మరి త్వరలో జరుగబోతోందిఅని ప్రచారం లో ఉన్న మంత్రి మండలి పునర్వ్యవస్థీకరణ లో అన్నా నాగబాబు కి మంత్రి పదవి లభిస్తుందా లేదా అన్నది ఏపీ పాలిటిక్స్ లో ఆసక్తి కర చర్చ లా మారింది.

# పెమ్మసాని కొత్త రికార్డ్

**గుంటూరు – సూర్య వాస్తవం**

జూన్‌లో మోడీ 3.0 ప్రభుత్వంలోని కొత్త మంత్రుల్లో ఆస్తుల పరంగా అతి ధనవంతుడిగా నిలిచిన వ్యక్తి గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ అనే సంగతి తెలిసిందే. ఆయన వెల్లడించిన రూ.5,705 కోట్ల ఆస్తులు అప్పట్లో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ప్రస్తుతం గ్రామీణాభివృద్ధి మరియు సమాచార శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పెమ్మసాని మరో విశిష్ట రికార్డు సొంతం చేసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన 25 మంది ఎంపీల పనితీరును పరిశీలించిన ఒక తాజా సర్వేలో పెమ్మసాని 8.9 స్కోర్ సాధించి మొదటి స్థానంలో నిలవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. కొత్తగా ఎన్నికైన ఎంపీగా, తొలి పదవీకాలంలోనే కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తి ఇంత మంచి పనితీరు ప్రదర్శించడం ఆశ్చర్యంగా భావిస్తున్నారు.బుర్రిపాలెం లో జన్మించిన పెమ్మసాని ఉస్మానియా యూనివర్సిటీ లో వైద్య విద్య పూర్తిచేసుకుని అమెరికాకు వెళ్లారు. అక్కడ 'యూ వరల్డ్' అనే అంతర్జాతీయ స్థాయి వైద్య విద్యా సంస్థను స్థాపించి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది విద్యార్థులకు మార్గదర్శకుడయ్యారు. 2024 సాధారణ ఎన్నికల సమయంలో అమెరికాలోని స్థిరమైన కెరీర్‌ను విడిచి భారత రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనం.గుంటూరు పార్లమెంట్ స్థానం



నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన 3,44,695 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి కొత్త రికార్డు సృష్టించారు. రాజకీయాల్లో కొత్త అయినప్పటికీ ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్లమెంటరీ బాధ్యతలు ? ఇవన్నిట్లోనూ ఆయన చూపుతున్న నిబద్ధతే ఈ రికార్డు సాధించే కారణమని విశ్లేషకుల అభిప్రాయం.ఇక అమరావతి రాజధాని ప్రాంతం గుంటూరు ఎంపీ పరిధిలో ఉండటం వల్ల అక్కడి రైతులకు బలమైన మద్దతు అవసరం. ఈ నేపథ్యంలో పెమ్మసాని తరచూ స్థానిక రైతులతో సమావేశమై, వారి సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. తన ప్రాంత ప్రజల పట్ల ఎలాంటి రాజకీయ స్వార్థం లేకుండా వ్యవహరించడం ఆయనకు మంచి గుర్తింపు తెచ్చింది.అదనంగా, పార్లమెంట్ తొలి సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంపీలు మొత్తం 1,576 ప్రశ్నలను లేవనెత్తగా, అందులో 1,081 ప్రశ్నలు టీడీపీ ఎంపీల నుంచే రావడం గమనార్హం. సగటున ప్రతి టీడీపీ ఎంపీ 77.2 ప్రశ్నలు అడగడం, జాతీయ సగటు 46.8 కంటే చాలా ఎక్కువ. ఈ సంఖ్యలు తమ పనితీరుతో టీడీపీ ఎంపీలు ఎంత చురుకుగా ఉన్నారనే విషయాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఈ సమష్టి కృషిలో పెమ్మసాని చంద్రశేఖర్ ముందంజలో నిలవడం సహజమే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజాసేవను రాజకీయాల కంటే ముందుగా పెట్టే నాయకత్వం ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టిందనే విషయం ఇప్పుడు మరింత స్పష్టమవుతోంది.

## ప్రారంభమైన రాష్ట్రస్థాయి హాకీ పోటీలు

**- ముఖ్యఅతిథిగా జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి**




**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** పులివెందులలోని క్రీడా మైదానంలో అండర్–17 రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ యువ నాయకుడు దుంప వెంకటేశ్వర రెడ్డి. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ హాకీ ఒక జట్టు క్రీడ, కాబట్టి ఆటగాళ్ల మధ్య సహకారం చాలా ముఖ్యం. ఒక్కరు లేదా ఇద్దరు ఆటగాళ్లపై ఆధారపడకుండా మొత్తం జట్టు కలిసి పనిచేయాలని,బంతిని వెనుక వైపు నుండి అందుకునే నైపుణ్యం కూడా అవసరమని, ఆటగాళ్లు చాలా దూరం పరుగెత్తాల్సి ఉంటుంది కాబట్టి, మంచి ఫిట్‌నెస్ అవసరమని సూచనలు సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 13న జరగబోయే హిందూ సమ్మేళనం విజయంతం చేయండి



**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** వేంపల్లెలో ఈ నెల 13న అనగా శనివారం జరగబోయే హిందూ సమ్మేళన కార్యక్రమానికి హిందూ బంధువులందరూ ఆహ్వానితులే అని వేంపల్లె హిందూ సమ్మేళన నిర్వాహణ సమితి కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన వేంపల్లె పట్టణంలోని మధురెడ్డి కళ్యాణ మండపం ప్రాంగణంలో హిందూ బంధువుల సహకారంతోఈ హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా హిందూ బంధువులందరూ ఏకధాటిగా కలిసి మెలసి ఐక్యతగా మెలగాలనే సంకల్పంతో హిందూ సమ్మేళన కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సనాతన ధర్మాన్ని ప్రసంగించేందుకు కడపకు చెందిన చిన్మయ మిషన్ పీఠాధిపతి తురియానంద స్వామి, శ్రీనివాసమంగాపురంకు చెందిన లలితాపీఠ వ్యవస్థాపక పీఠాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి, ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్ జీ పాల్గొంటారని తెలిపారు.ప్రతి హిందువులో సనాతన ధర్మాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుట కొరకై, హిందువులు కలిసిమెలిసి ఐకమత్యంతో ఉండాలన్న లక్ష్యంతో ఈ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హిందూ సోదరులందరూ విచ్చేసి జయప్రదం చేయాలని వారు కోరారు.

## అటల్ - మోదీ సుపరిపాలన యాత్రను విజయవంతం చేయాలి

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**



**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అటల్ మోదీ – సుపరిపాలన యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాజ్ పేయి సూర్తేని యువతలో నింపేలా ఈనెల 11 నుంచి 25 వరకు భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ బస్సు యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. రాజకీయ భీష్మునిగా భావించే అటల్ బిహారీ వాజ్ పేయి జయంతిని సుపరిపాలన దినోత్సవంగా జరుపుకుం టున్నామని ఆయన అన్నారు. 18 ఏళ్ల వయసులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర ఉద్యమకారుడని అన్నారు. 9సార్లు లోక్ సభకు రెండుసార్లు రాజ్యసభకు ఎన్నిక కావడం ఆయన గొప్పదనమని చెప్పారు. ఆయన తెచ్చిన పాలసీలు దేశాభివ ృద్ధికి పునాదులు వేశాయని చెప్పారు దేశంలో స్వర? చతురుజే ఆకారంలో హైవే రహదారుల ప్రాజెక్టు దేశ దశ దిశను మార్చిందని తెలిపారు. 1998లో పోక్రాన్ అణు పరీక్షలు జరిపి భారత శక్తిని ప్రపంచానికి చాటారని చెప్పారు. కార్గిల్ యుద్ధంతో శత్రువులకు తిరుగులేని సమాధానం ఇవ్వడం జరిగిందని చెప్పారు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాలకు రహదారుల సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని చెప్పారు. ఈనెల 11 నుంచి ధర్మవరంలో ప్రారంభమయ్యే తొలి సభలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు.

# ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి– సూర్య వాస్తవం, డిసెంబర్ 10:** జిల్లాలోని డివిజనల్, మండల స్థాయి రెవెన్యూ అధికారులతో ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ,జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్. వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలోని. డివిజనల్, మండల రెవెన్యూ అధికారులు ల్యాండ్ అండ్ సర్వేయర్లతో రెవెన్యూ అంశాలు, భూసమస్యలపై సంబంధిత అధికారులతో పిఎంఎవై హౌసింగ్ లకు సంబంధించి పొసిషన్ సర్టిఫికెట్స్, రెవెన్యూ, రీ సర్వే, ల్యాండ్ అలినేషన్, ప్రైవేట్ ల్యాండ్ 22 ఏ, ల్యాండ్ రెగ్యులర్జేషన్, అసైన్మెంట్ ల్యాండ్స్, ఇనాం, ఆర్ ఓ ఆర్ – వెబ్ ల్యాండ్, మాటేషన్ ఐవిఆర్ఎస్, ఎలక్షన్స్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజా సమస్యల పరిస్కార వేదికకు వచ్చు అర్జీలు అధిక మొత్తంలో రెవెన్యూ, భూసమస్యలు, పి ఎమ్ ఎ వై హౌసింగ్‌లకు సంబంధించి పొసిషన్ సరిఫికెట్స్, రెవెన్యూ, రీ సర్వే, ల్యాండ్ అలినేషన్, ప్రైవేట్ ల్యాండ్ 22 ఏ, ల్యాండ్ రెగ్యులర్జేషన్, అసైన్మెంట్ ల్యాండ్స్, ఇనాం, ఆర్ ఓ ఆర్ – వెబ్ ల్యాండ్‌లపై వస్తున్నాయన్నారు. అర్జీలను నిర?యించిన కాలంలోపల డివిజన్ స్థాయిలో పరిస్కారం అయ్యే సమస్యలను డివిజనల్ అధికారులు, మండల స్థాయిలో తహసీల్దార్లు పరిష్కారం చూపాలన్నారు. అలాగే అధిక మొత్తంలో రెవెన్యూ, భూసమస్యలపై కోర్టు కేసులు నమోదు అవుతున్నాయని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను కోరి అర్జీలను సమర్పించువారికి సకాలంలో కుల ధ్రువీకరణ పత్రాలను అందేలా చూడాలన్నారు. రెవిన్యూ, భూసమస్యలు, ఇతరత్రా పనులపై కార్యాలయాలకు వచ్చు ప్రజలతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలన్నారు. వారి సమస్యలను సవదానంగా వింటూ సమస్యలను గడువులోగా పరిస్కారం చేస్తామనె భరోసా కల్పించాలన్నారు. అప్పుడే వారికి మనపై ప్రభుత్వం పై నమ్మకం కలుగుతుందన్నారు. డివిజనల్, మండల స్థాయిలో సంబంధిత అధికారులపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని అలాగే తహసీల్దార్లు, సర్వేయర్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి,రోజ్ మాండ్, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్‌డిఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, జిల్లా ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ్ కుమార్, జిల్లాలోని తహసీల్దార్లు, సర్వేయర్లు, కలెక్టరేట్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు



**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 10:** ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో సోమవారం జాతీయ సామాజిక సేవ సంస్థ 1, 6, 12వ బృందాల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన త్రిబుల్ ఐటీ పరీక్షల విభాగపు అధికారి డా. అరుణ్ కుమార్ రెడ్డి మానవ హక్కుల గురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరిస్తూ, ఐక్యరాజ్యసమితి మానవ హక్కులపై 1948 డిశెంబర్ 10 న అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటన చేసిందని, ఈ సంవత్సరం మన జాతీయ మానవ హక్కుల కమిషన్ నేపథ్యం అయిన మానవ హక్కులు, మన రోజువారీ అవసరాలు తెలియచేశారు. అదేవిధంగా విద్యార్థులు హక్కులు మన అవసరాలు, విధుల పై ఉపన్యాసం ఇచ్చారు. ఎవరైనా మానవ హక్కులను ఉల్లంఘించినట్లయితే వారిపైన ఫిర్యాదు చేయడానికి జిల్లా స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు మానవ హక్కులన కమిషన్ లను ప్రభుత్వాలు ఏర్పాటు చేసాయని, విద్యార్థులు మానవ హక్కుల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ఆచార్యవర్యులు కోటేశ్వరి మహిళా హక్కులను వినియోగించుకుంటూనే సంప్రదాయబద్ధంగా మహిళలు జీవించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. చదువుకునే వయసులోనే ప్రశ్నించే తత్త్వం నేర్చుకోవాలని, ఇతరులకు ఆటంకం కలగకుండా మీ హక్కులను వినియోగించుకోవాలని డా కళ్యాణ్ చక్రవర్తి చెప్పారు.



మానవ హక్కులు మనకు సుదూర కలలు, విలాసాలు కాదని, అవి మన దైనందిన జీవితానికి పునాది అని మనకు గుర్తుచేస్తుంది. అంతేకాకుండా మానవ హక్కులు ఆశ మరియు మానవత్వాన్ని నిలబెట్టే అవసరాలని డా. డి. కోనప్ప తెలియచేసారు. అలాగే మానహకుల దినోత్సవ సందరరేగా త్రిబుల్ ఐటీలో "మానవ హక్కులు – రోజువారి అవసరాలు" అనే అంశం మీద వ్యాసరచన పోటీలు జరిపారు. ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు త్రిబుల్ ఐటీ పరీక్షల విభాగపు అధికారి డాక్టర్ అరుణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ జాతీయ సామాజిక సేవ సంస్థ సమన్వయకర్త డా. జె దీప్తి, డా. దీన దయాల్, సిద్దార్థ గౌతమ్, గ్రంథాలయ సిబ్బంది, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి వేంపల్లి సర్పంచ్ విరాళం





**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** వేంపల్లి మండలం నందిపల్లి గ్రామంలో శ్రీ నందీశ్వరాలయం నిర్మాణానికి వేంపల్లి సర్పంచ్ రాసినేని శ్రీను, రాశినేని వేణు నేను కలిసి రావాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కోరగా వారు తక్షణం స్పందించి ఆలయ నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, నందిపల్లి గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వేంపల్లి మాజీ సర్పంచును పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** వేంపల్లి మాజీ సర్పంచ్ రాయవరం రామలింగయ్య ఇటీవలి కొంతకాలంగా అనారోగ్యం చందగా వేమలం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పారదాసు పార్థసారధి రెడ్డి తనఇటీవలి కొంతకాలంగా అనారోగ్యం చందగా వేమలం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పారదాసు పార్థసారధి రెడ్డి రామలింగయ్య స్వగృహానికి వెళ్లి పరామర్శించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని త్వరగా అనారోగ్యం నుండి కోలుకోవాలని కోరారు.

## అన్న క్యాంటీన్‌లో ఆకస్మిక తనిఖీ

**- ప్రజలకు అందించే ఆహారం ఎల్లప్పుడూ నాణ్యతగా ఉండాలి**

**- ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి**



**డోన్ –సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** డోన్ పట్టణంలో అన్న క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహారం నాణ్యతను,పాత్రల శుభ్రత, భోజనశాలలో పరిశుభ్రత వంటి అంశాలను ఎమ్మెల్యే ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించకపోతే ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని పేర్కొంటూ, క్యాంటీన్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు.క్రమం తప్పకుండా శుభ్రతను పరిశీలిస్తూ, ప్రజలకు అందించే ఆహారం ఎల్లప్పుడూ నాణ్యమైనదిగా ఉండాలని సంబంధిత సిబ్బందికి ఎమ్మెల్యే సూచనలు జారీ చేశారు. ప్రజలకు సేవ చేసే అన్న క్యాంటీన్‌లలో ప్రమాణాలు తప్పనిసరిగా ఉన్నత స్థాయిలో ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



## చదువుతో పాటు సమాజ సేవలోనూ
# విద్యార్థులు ముందుండాలి

**- విద్యార్థులలో సేవా భావంతో పాటు పర్యావరణ స్పృహ అవసరం**
**- పులివెందుల జడ్పీటీసీలి మారెడ్డి లతా రెడ్డి**







**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** పులివెందుల మండలంలోని నలపురెడ్డి పల్లె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వ హించిన జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్-2 కార్యక్రమంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల ఆవర ణలో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను చాటారు. అనంతరం ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్.ఎస్.ఎస్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సేవా గుణం అలవడుతుందని తెలిపారు. చదువుతో పాటు సమాజ సేవలోనూ విద్యా ర్థులు ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్ శిబిరంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యా ర్థులకు లతా రెడ్డి బహుమతులు అందజేశారు. వారిని ప్రత్యేకంగా అభిన ందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొట్టాల గ్రామ ప్రజలకు
# ఇబ్బందులు కలక్కుండా చేస్తా

**- టైలింగ్ పాండ్ సమస్యపై**
**స్పందించిన టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి**



**వేముల- సూర్య వాస్తవం, డిసెంబర్ 10:** వేముల మండలం తుమ్మలపల్లి వద్ద ఉన్న యురేనియం వ్యర్థాలతో కొట్టాల గ్రామ ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బంది పడుతున్నారు. సమస్యలపై బీటెక్ రవి స్పందించారు. అనంతరం వారు మాట్లాడుతూ యురేనియం వ్యర్థాలతో రేడియేషన్ ప్రభావం కేకే కొట్టాల గ్రామ ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బంది పడుతున్నారు. గాలి వీస్తే దాని ప్రభావంతో సమస్య లు ఎదుర్కొంటున్నారు. యురేనియం వ్యర్థాలు వచ్చి చేరే టైల్ పాండ్ నుంచి భూమిలో ఇంకి పొల్యూషన్ అయ్యాయి. భూములు, బీరుంకలు దీనిపై కలెక్టర్ గ్రామస్తులు, యూసీఎల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. గతంలో మొబ్బు చింతల పల్లి, కేకే కొట్టాల గ్రామంలో 450 ఎకరాలకు నోటిఫై చేసి. భూములు. తీసుకుంటున్నాం.. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద పులివెందులలో పునరావాసం కల్పిస్తామని కలెక్టర్ హామీ తెలిపారు. యురేనియం జిఎం , ఇతర అధికారులు కలెక్టర్ చర్చలో పాల్గొన్నారు.. సిఎండి దృష్టికి తీసుకు వెళ్ళేందుకు ఈ ప్రాంతంలోని వారితో కలిసి మాట్లాడేందుకు అంగీకరించారు. యూసిల్ ఉన్నతాదూకారులతో మాట్లాడి ఏప్రిల్, మే లోగా భూములు తీసుకునేలా చర్యలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

**- దివ్యాంగులకు బ్లాంకెట్స్ వితరణ**
**- వేముల మండల వెలుగు ఏపిఎం ఆంజనేయులు**

**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలలో భాగంగా, హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా, పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏపీ దివ్యాంగుల నెట్వర్క్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంజ నేయులు, పోలీసు అధికారులతో కలిసి దివ్యాంగుల సూర్తిప్రదాతలు లూయీ బ్రెయిలీ, హెలెన్ కెల్లర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘననివాళు లర్పించారు. అనంతరం అర్బన్ సీఐ సీతారామిరెడ్డి సమకూర్చిన బ్లాంకెట్స్ (దుప్పట్ల)ను 30మంది దివ్యాంగులకు ట్రాఫిక్ పోలీసు అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఈకార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరైన ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్స్ వి.శ్రీనివాసులు, జి.శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో వివక్షతకు గురైన దివ్యాంగులకు తమవంతు చేయూతనందించేందుకు వంద శాతం సహక రిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వేముల వెలుగు సహాయ ప్రాజెక్టు మేనేజర్ దేరంగుల ఆంజనేయులు, పట్టణ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్స్ వి.శ్రీనివాసులు, జి.శ్రీనివాసులు, వికలాంగుల సంఘ కార్యవర్గ సభ్యులు సాయి కుమార్, బషీర్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు

**- కడపకు తరలించిన కోటి సంతకాల పుస్తకాలు**
**- జెండా ఊపి సాగనంపిన వైయస్ మనోహర్ రెడ్డి, వైసీపీ నాయకులు**



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పిలుపునిచ్చిన తరుణంలో పులివెందుల నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నాయకులు గ్రామాలలో పట్టణాలలో నిర్వహించారు. మీ సంతకాల సేకరణ పుస్తకాలను పట్టణంలోని జగన్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు అందజేశారు. అందులో భాగంగా బుధవారం కోటి సంతకాల సేకరణ పుస్తకాలను కడపకు తరలించే తరుణంలో కోటి సంతకాల సేకరణ పుస్తకాలను తీసుకువెళ్తున్న జీపుకు నియోజ కవర్గం వైకాపా నాయకులు, మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, మాజీ ఛైర్మన్లు చిన్నప్ప, రసూల్, సాంబశివారెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బాబు రెడ్డి, దేరంగుల చంద్రమౌళి, తదితర వైకాపా నాయకులు జండా ఊపి సాగనంపారు. ఈ సందరంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని వారన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది స్వఛ్ఛందంగా వచ్చి కోటి సంతకాల సేకరణలో సంతకాలు చేయడం జరిగిందన్నారు. పులివెందుల నియోజకవర్గం వ్యాప్తంగా 90 వేల పైచిలుకు సంతకాలు స్వచ్ఛందంగా ప్రజలు చేయడం జరిగిందన్నారు. అందులో మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలు కూడా సంతకాలు చేయడం జరిగిందన్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే వైకాపా ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అన్నిటిని విస్మరించారన్నారు. ఈ కార్య క్రమంలో వైకాపా నాయకులు జగన్మోహన్ రెడ్డి, నాగేంద్రారెడ్డి, కోళ్ల భాస్కర్, చెన్నూరు కార్తీక్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## బసిరెడ్డి నాగయ్య గారి
# ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న తులసి రెడ్డి



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** అనంతపురం జిల్లా, ఎల్లనూరు మండలం, దంతలపల్లి గ్రామంలో బుధవారం సామల శివ నాగిరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో బసిరెడ్డి నాగయ్య 95వ పుణ్య ఆరాధన మహొత్సవం వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా రాజ్యసభ మాజీ సభ్యులు ,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, రాచకొండ జానకిరామ శర్మ, తెరా పుల్లారెడ్డి పాల్గొన్నారు. వెలిదండ్ల నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందరంగా వారు మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధించిన అభివృద్ధి కారణంగా అదుతేమైన అభివృద్ధిని సాధించినప్పటికీ మరొకవైపు గతంలో ఎన్నడు లేని విధంగా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు. ఈ నేపథ్యంలో ఆధ్యాత్మిక క్షేత్రాలు, ఆధ్యాత్మిక సన్నివేశాలు, ఆధ్యాత్మిక వేత్తలతో సమావేశాలు ఆధునిక మానవునికి ప్రశాంతిని ప్రసాదిస్తాయన్నారు. సమాజంలో సన్మార్గం తగ్గిపోయి దుర్మార్గం పెరిగిపోయినప్పుడు అవధూతలు అవతరిస్తారని, అటువంటి అవధూతే బసిరెడ్డి, నాగయ్యని అన్నారు. రామాయణం, మహాభారతం, మహా భాగవతం ఈ పురాణ ఇతిహాసాలు భారతీయ సంస్కృతి సాంప్రదా యాలకు ప్రతిరూపాలని, సమాజానికి నిత్య దిక్సూచికలని అన్నారు. రామాయణం ఆదర్శ శాస్త్రం కాగా ,మహాభారతం నీతి శాస్త్రం, ధర్మశాస్త్రమని, మహాభాగవతం మోక్షశాస్త్రమని వర్ణించారు. శ్రీమన్నా రాయనుని దశావతారాల వర?న వైభవమే మహాభాగ వతమన్నారు. ప్రహ్లాదుడు, ధ్రువుడు, అంబ రీష్యుడు, ముచికుందుడు, కుచేలుడు ఇలాంటి భాగ వతుల కథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించే మోక్షశాస్త్రమే భాగవతం అన్నారు. భాగవతాన్ని భక్తితో పటించినా, విన్నా మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి. కలియుగ ఆరంభంలో, గంగానది తీరంలోశుక మహర్షి ఆధ్వర్యంలో భాగవత సప్తాహాన్ని నిర్వహించి పరీక్షిత్తు మహారాజు మోక్ష ప్రాప్తి పొందాడని ప్రతీతి. ఈ ప్రేరణతో 1969 లోనే సామల జయరామిరెడ్డి, కుల్లాయప్ప చౌదరి భాగవత భక్త సమాజాన్ని స్థాపించడం సంతోషదాయకమన్నారు. భాగవతులు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటూ సమాజానికి ఆధ్యాత్మిక పరిమళాలు ప్రసరింప చేస్తూ సమాజంలో శాంతి సుస్థితులను నెలకొల్పేందుకు కృషి చేస్తున్నారు. కానీ వారిలో అనేకమంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారు .కళాకారులకు పింఛన్ సౌకర్యం కల్పించినట్లుగానే భాగవత కళాకారులకు కూడా పింఛన్ సౌకర్యం కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగవతులు కర్ణ రామ కంచిరెడ్డి, యాగంటి బాలకృష్ణారెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ ,చిన్నకోట్ల నాగరాజు , నామా వినయ్, బోయిలకుంట్ల బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల
# గ్రామ సచివాలయం ప్రారంభం





**వేముల - సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామ సచివాలయాల పరిపాలన సౌభల్యం కోసం ప్రభుత్వం నూతనంగా మండల కేంద్రాలలో గ్రామ సచివాలయాల కార్యాల యాలను ప్రారంభించిన నేపథ్యంలో బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాల యావరణంలో నూతన మండల గ్రామ సచివాలయాల పర్యవేక్షణ కార్యాలయాన్ని టిడిపి నేత పేర్ల శేషారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు కుమార్ రంగయ్య,క ృష?య్య,డిప్యూటీ తహసిల్దార్ జగదీష్ బాబు,గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి ఎంపీడీవో గంగాదేవి ప్రారం భించారు. ఈ సందరంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాల పరిపాలన, పర్యవేక్షణ కోసం ప్రభుత్వం నూతనంగా ఈ కార్యాలయాలను ప్రారంభించడం జరుగుతుందని ఈ కార్యాలయం పర్యవేక్షణ మొత్తం డిప్యూటీ ఎంపీడీవో క ృష?య్య పర్యవేక్షణలో కార్యాలయం పనిచేస్తుందని అలాగే సిబ్బంది కూడా ప్రజలకు మెరుగైన సేవలను గ్రామ వార్డు సచివా లయం ద్వారా అందించాలని ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. గ్రామ వార్డు పరిపాలన పర్యవేక్షణ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీఓ కృష్ణయ్య, మరో ఇద్దరు గ్రామ సచివాలయం సిబ్బంది పని చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు, గ్రామ సచివాలయ సిబ్బంది, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులను
# పరామర్శించిన కదిరి శాసనసభ్యులు

**తనకల్లు-సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** మండలం పరిధిలో తెదేపా కార్యకర్తలను రెడ్డివారి పల్లి హరినాథ్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త జై కుమార్ పోమేష్ నాయక్ తండ జనార్దన్ నాయక్ వాళ్ళ చిన్నాన్న సాపిరెడ్డి వారి పల్లి యాక్సిడెంట్ అయిన వారినిపరామర్శించారు గత రెండు నెలల కింద తంబాలపల్లి నుంచి కోల్ వ్యాపారం చేసుకుంటూ ఒక యూటర్న్‌లో జై కుమార్ నాయకులు బులోరా యాక్సిడెంట్లో కాలుకు మూడు ప్యాక్చర్ లు ఆపరేషన్ చేసుకొని ఇంటి దగ్గర ఉన్న జై కుమార్‌కి పరామర్శించి వారి కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శంకర్ నాయుడు, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి, హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం, జీఎం తాండ సర్పంచ్ భర్త సొసైటీ డైరెక్టర్ ఉత్తన్న నాయక్, మాజీ సర్పంచ్ గోవిందు, బాగేపల్లి చలపతి ఆనంద్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, శ్రీరాముల నాయక్, శంకర్ నాయక్, మహేష్ నాయక్, బాలాజీ నాయక్, హరినాయక్, జనార్ధన్ నాయక్, ఎస్సీ బాలినేని రవి శ్రీనివాసులు, కమతంపల్లి నాగరాజు, చెక్కవారిపల్లి, రామానుజులు, శ్రీనివాసులు రెడ్డి, ఖాన్ నాగరాజు, వెంకటేశు, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.





# గ్రామ కమిటీ సమావేశం

**లింగాల – సూర్య వాస్తవం, డిసెంబర్ 10:** లింగాల మండలం పరిధిలోని రామ నూతనపల్లి గ్రామంలో గురువారం వైకాపా మండల కన్వీనర్ యం.అంబకపల్లి బాబురెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించార్ను ఈ సమావేశంలో గ్రామాలను సభ్యులను గ్రామ కమిటీలుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇరికిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, చప్పిడి నాగేంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి శివ శంకర్ రెడ్డి, పోచంరెడ్డి ప్రదీప్ కుమార్ రెడ్డి, కత్తి రాధరెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతుల కారణంగా తాత్కాలిక విద్యుత్ అంతరాయం

**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** వేంపల్లి సబ్‌స్టేషన్లో గాజులపేట పీడరు ఎల్సీ తీసుకొని విద్యుత్ మరమ్మతులు చేయుచున్నాము కనుక ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు హనుమాన్ సర్కిల్ మధు రెడ్డి ఫంక్షన్ హాల్ గాజులపేట పుంగనూరు రైస్ మిల్ ఈ ఏరియాలలో కరెంటు ఉండదని ఏఈ / ఓ జి.సుబ్బరాయుడు తెలిపారు.

# పైడిపాలెం గ్రామంలో కోర్ కమిటీ సమావేశం



**సింహాద్రిపురం– సూర్య వాస్తవం, డిసెంబర్ 10:** సింహాద్రిపురం మండలం పైడిపాలెం గ్రామంలో కోర్ కమిటీ సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పరిశీలకులు ఎక్స్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, పరిశీలకులు జిల్లా కార్యదర్శి సాకం నీలవర్ధన్ రెడ్డి, సర్పంచ్ శివారెడ్డి, ఐటీ విభాగం గోవర్ధన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రుషికేశ్వర్ రెడ్డి, మైనారిటీ పులివెందుల నియోజకవర్గం ముల్లా బషీర్, సోషల్ మీడియా విభాగం ముళ్ల బిలాల్, పల్లెటి కృష్ణ అన్నం సురేష్ చేనేత కార్మిక అధ్యక్షుడు ఈశ్వరయ్య, ఎస్సీ ఉపాధ్యక్షుడు రేలా నాగరాజు, చుక్క శ్రీకాంత్ సోషల్ మీడియా, ఆ గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ వైఫల్యానికి ఇండియా సంక్షోభం ఒక మచ్చుతునక

### - ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మంత్రి రామ్మోహన్ నాయుడు తక్షణం రాజీనామా చేయాలి : డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 10:** ఇండిగో విమాన సంక్షోభం మోడీ ప్రభుత్వ ఘోర వైఫల్యానికి ఒక మచ్చుతునక అని, ప్రపంచ దేశాలలో భారత్ పరువు పోయిందని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఒక రోజు కాదు, రెండు రోజులు కాదు, తొమ్మిది రోజు లుగా ఇండిగో విమాన సంక్షోభాన్ని పరిష్కరించలేకపోవడం శోచనీయమని, కేంద్రంలో ప్రభుత్వం ఉన్నట్టా లేనట్టా అని ఆయన ప్రశ్నించారు. విమాన ప్రయాణికుల ఇబ్బందులు చెప్పనలివి కాదు. మానసిక క్షోభను అనుభవించారు. కొందరికి పెళ్లిళ్లు ఆగిపోయాయి. మరికొందరు పెళ్లిళ్లకు పోలేక పోయారు . ఇంకొందరు ఇంటర్వ్యూలకు పోలేకపోయారు అంత్యక్రియలకు పోలేకపోయారు. ఏ మాత్రం నైతిక విలువలు ఉన్నా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెంటనే రాజీనామా చేయాలి. ఒక్క నిమిషం కూడా వారికి ఆ పదవుల్లో ఉండే అర్హత లేదని తులసిరెడ్డి విరుచుకుపడ్డారు. ఏ రంగంలోనైనా గుత్తాధిపత్యం, మోనోపలీ ఉంటే ఇలాంటి సంక్షోభాలు తప్పవని ఇప్పటికైనా ప్రభుత్వాలు గుర్తించాలి. ఇండిగో సంక్షేపం చూసిన తర్వాత నైనా మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ జపం మానుకోవాలి. భారత తొలి ప్రధాని, నవభారత నిర్మాత జవహర్లాల్ నెహ్రూ ఎంతో ముందు చూపుతో ప్రవేశపెట్టిన మిశ్రమ ఆర్థిక విధానమే దేశానికి శ్రీరామరక్ష అని ఇప్పటికైనా నెహ్రూ విమర్శకులు అర్థం చేసుకోవాలని తులసి రెడ్డి సూచించారు.

# అరటి సిగటొక ఆకుమచ్చ నివారణ చర్యలపై శిక్షణ

### - ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్ర కుమార్



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** పులివెందుల ఎంపీడీఓ ఆఫీస్‌లోని మీటింగ్ హాల్‌లో పులివెందుల నియోజకవర్గ రైతు సేవా కేంద్రం సిబ్బందికి అరటి సిగటొక ఆకుమచ్చ తెగులు నివారణ, చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు మరియు గెలల యాజమాన్యం పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అరటి పరిశోధనా స్థానం, కొవ్వూరు సీనియర్ ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్ర కుమార్, ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు పి రవిచంద్ర బాబు పాల్గొనడం జరిగింది. శాస్త్రవేత్త డాక్టర్. రవీంద్ర కుమార్ మాట్లాడుతూ అరటి పంటలో ఎరువులు వేయటం అనేది మొక్కలు నాటిన 20 రోజుల నుండి ప్రారంభించాలని, 7 నెలల వరకు అరటి కి వదల్సిన ఎరువులలో 80% వేసుకోవాలని మిగతా 20 శాతం గెల వేసిన తర్వాత వేసుకోవాలని, గెల వేసిన తర్వాత మొక్కకు మనం ఎంత ఎరువులు వేసిన తక్కువగ తీసుకుంటుందని తెలియజేసారు, అరటి లో మొక్కలు నాటిన తర్వాత రోజుకు 10 లీటర్ నీరు ఒక మొక్కకు, పెరుగుదళ దశలో 15-20 లీటర్లు నీరు, గెల వేసిన తర్వాత వేసవి కాలం లో చెట్టుకు 25-30 లీటర్లు నీరు అవసరం అవుతుందని తెలియజేశారు. అరటిలో కాయల మీద తామర పురుగుల ఉధృతుని తగ్గించడానికి అరటి మొగ్గ మొక్క మీద నిటారుగా ఉన్న దశలో ఇమిడాక్లోప్రిడ్ 0.6 ఎంఎల్/ లీటర్లు నీటికి కలుపుకొని ఒక్కొక్క మొగ్గకు 50-100 మిల్లి లీటర్లు మందు ద్రావణం వెళ్లేలా సూది తో ఇంజక్షన్ వేసుకోవాలని, గెల నాణ్యత పెరిగే దానికి 0:0:50 5 గ్రాములు గెలకు పిచికారి చేసుకోవాలని, గెలలకు తోడుగులు వేసుకోవాలని తెలియజేసారు. సిగటోక ఆకుమచ్చ తెగులు వ్యాపించిన తోటల్లో ఆకులు తక్కువై కాయలు మాగే అవకాశం ఉందని తక్కువ తీక్షణత కలిగిన మందుల నుండి ఎక్కువ తీక్షణత కల మందులను పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.అరటి ఆకులపై మచ్చలు కనిపించక ముందు క్లోరోతలోనిల్ 2 జిఎమ్/ లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని, ఆకులపై మచ్చలు కనిపించిన తర్వాత ప్రొపెకోనాజోలు 1 ఎమ్ ఎల్/ లీటర్ నీటికి + మినరల్ ఆయిల్ 10 ఎమ్ ఎల్ లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి. గెల వేసిన తర్వాత ట్రైఫ్లోక్సి స్ట్రోబిన్ + టేబుకోనాజోలు 1.4 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు రవిచంద్ర బాబు మాట్లాడుతూ అరటి గెలలకు మొగ్గ ఇంజక్షన్లు,గెలలకు తొడుగులు వేసుకున్న ట్లయితే ఉద్యాన శాఖ వారు 50శాతం రాయితీ 25500 ఇస్తారని తెలియజేశారు. కాయ నాణ్యతను పెంపొందించుకునే దానికి గెలవేసిన వెంటనే తామర పురుగులను నివారి ంచేందుకు తగిన మందులను పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. జాతీయ వెదురు పథకం క్రింద హెక్టారుకు 400 వెదురు మొక్కలు నాటుకున్నాట్లయితే మొదటి సంవత్సరం రూ.36000 హెక్టారుకు రెండవ సంవత్సరం రూ. 24000 హెక్టారుకు సబ్సిడీ ఇస్తారని తెలియజేసారు. గెట్ల పైన నాటుకున్నాట్లయితే మొక్కకు మొదటి సం వత్సరం రూ.90 రెండవ సంవత్సరం రూ.60 ఇస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో, ఉద్యాన అధికారి పులివెందుల, గ్రామ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి మాట్లాడుతు ఇటీవల కురిసిన వర్షాల వలన అరటి పంట లో సిగటోక ఆకు మచ్చ తెగులు ఉధృతి పెరిగే అవకాశం ఉందని అందువలన మందు పిచికారీ చేసిన తరువాత మాత్రమే తెగులు సోకినా ఆకులను కోసివేయాలని, భూమిలోని తేమను చూసుకొని తోటకు నీరు పెట్టాలని తెలియజేసారు. ప్రస్తుతం వర్షాల తర్వాత యూరియా, పోటాష్లను డ్రిప్‌లో పంపించాలని తెలియజేసారు.



# ఘనంగా ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్-2 స్పెషల్ క్యాంప్

**పులివెందుల రూరల్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** పులివెందుల మండల పరిధిలోని నలుపు రెడ్డి పల్లె గ్రామంలో గత ఆరు రోజులుగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వారు ఎన్.ఎస్.ఎస్-2 స్పెషల్ క్యాంపు నిర్వహించారు. ఈ గ్రామంలో జెడ్.పి.హైస్కూల్లో ముగింపు సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మొదటగా ప్రిన్సిపల్ వచ్చిన ప్రము ఖులను స్వాగతిస్తూ కళాశాల విద్యార్థినిలు(50 మంది)ఈ వారం రోజులు చేసిన వివిధ కార్యక్రమాలైనటువంటి పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటడం,హెల్త్ క్యాంపు నిర్వహణ, సహజ వనరులైనటువంటి నీరు విద్యుత్తు వినియోగంలో పొదుపు పాటించాలని అవగాహన ర్యాలీ చేసినందుకు అభినందించారు. వీటితో పాటు ఊరి ప్రముఖుల అందరికి కార్యక్రమం విజయవంతం కావడానికి కారణమైన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యఅతిథి అయినటువంటి పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్ క్యాంపు నిర్వహించడం ఎంతో సంతోషదాయకంగా ఉందని అభినందించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మా ఊరి ఆసుపత్రి పరిసరాలు అన్నింటిని శుభ్రపరచి మాతో మొక్కలు నాటించడం మాకెంతో సంతోషకరమైన విషయమని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ డా.సి.బాలనారాయణ మాట్లాడుతూ మా విద్యార్థినిలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన అందరికి ఈ సందర్భంగా పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్.ఎస్.ఎస్.2 పి.ఓ.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ గురించి క్లుప్తంగా విద్యార్థులకు తెలియజేస్తూ చదువుతోపాటు సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆటలపోటీలలో పాల్గొన్న విద్యార్థినులకు బహుమతులను అందజేశారు.






# బీసీ హాస్టల్‌ల విద్యార్థులను మోసగిస్తున్న కూటమి

### - ఏఐఎస్‌ఏ కడప జిల్లా కో-కన్వీనర్ దినేష్ కుమార్

**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 10:**

రాష్ట్ర ప్రభుత్వం 2026 మార్చి 16 నుంచి 10వ క్లాస్ ఎగ్జామ్స్ షెడ్యులు వదిలింది ఇది అందరికి తెలిసిన విషయమే అయితే. బిసి సంక్షేమ శాఖ ఈ ఏడాది నవంబర్ ఒకటిన రాష్ట్రంలోని 26 జిల్లాల పరిధిలోని బిసి హాస్టల్ విద్యా ర్థులకు వందరోజుల ప్రణాళిక రూపొందించింది. దీనిని అమలులో భాగంలో హాస్టల్ విద్యార్థులకు 3 గ్రేడ్‌లుగా విభజించింది. అందులో వైఎస్ఆర్ కడపలో 364 మిగతావి ఏ, బి, సి,. గ్రేడ్ల కింద విభజించింది అయితే హాస్టల్‌లకు నెలవారీగా కీలక ప్రశ్నలు జవాబులతో కూడిన స్టడీ మెటీరియల్ ప్రభుత్వం నిలిపివేయడం.

విద్యార్థులకు ఆందోళన నెలకొనింది. గతేదాది బిసి హాస్టల్‌లోని 7వ తరగతి విద్యార్థులకు



మనబడి అని 10వ విద్యార్థులకు పాఠశాల పేరుతో మెటీరియల్‌ను మంజూరు చేసింది. గత విద్య సంవత్సరంలో ని బిసి హాస్టల్స్ 77.22శాతం ఉత్తీర్ణత శాతం విజయం సాధించింది. కడప జిల్లాలో ఈ శాతం 82.85పైగా వుంది మరి ఈ ఏడాది ఇంకా మెటీరియల్ సరఫరా కాకపోవడంతో ఫలితాలపై గణనీయంగా పడే ప్రమాదం ఉంద న్నారు.

విద్యార్థుల్లో తల్లి తండ్రులల్లో ఆందోళన ఉందని సి కేటగిరిలల్లో మరింత ఆందోళన ప్రభావం ఎక్కువగా ఈ ప్రభావం ఉందని వారన్నారు వెంటనే ప్రభుత్వం విద్యార్థులపై నిర్లక్ష్యం వీడీ మెటీరియల్‌ను త్వరగా పంపాలని లేని పక్షంలో బీసీ హాస్టల్ విద్యార్థులతో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరిక చేసారు.

### రాయదుర్గం పట్టణాభివృద్ధికి

# రూ.23 కోట్ల మంజూరుకు మంత్రి హామీ

**- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కాలవ**



**రాయదుర్గం - సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** రాయదుర్గం పట్టణంలో మురికినీటి కాలువల ఏర్పాటుకు రూ.23 కోట్ల మంజూరుకు మున్సిపల్ శాఖ మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రకటించారు. అమరావతిలోని సి ఆర్ డి ఏ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన మంత్రిని కలిసి రాయదుర్గం పట్టణ అభివృద్ధికి నిర్దేశించిన ప్రణాళిక గురించి చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. 2024 నవంబర్ 30వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేమకల్లు గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి వివిధ అంశాలను ఎమ్మెల్యే తీసుకెళ్లారు. అందులో భాగంగా రాయదుర్గం పట్టణాభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేయాలని విన్నవించారు. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఒకే ఏడాది కాకుండా దశల వారీగా కొంత మొత్తం చొప్పున మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి సానుకూలత వ్యక్తపరిచారు. ముఖ్యమంత్రి హామీ మేరకు పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే సంబంధిత ఇంజనీర్లతో చర్చించారు. ముఖ్యంగా మురికినీటి కాలువల ఏర్పాటుకు రూ.53కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయించారు. పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ల ద్వారా నివేదికలు తయారు చేయించి ప్రభుత్వానికి పంపారు. అనంతరం వివిధ సందర్భాలలో అధికారులతో ఈ విషయంపై సంప్రదింపులు జరిపారు. అందులో భాగంగా మంత్రి నారాయణను బుధవారం సాయంత్రం కలిసి ఈ అంశాన్ని ప్రస్తావించారు.

ముఖ్యమంత్రి హామీ మేరకు నిధులు మంజూరు చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ రూ.23 కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఓ ప్రకటనలో వివరించారు.

# మానవ హక్కుల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

**- పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి టి. జోష్ణ దేవి**






**పత్తికొండ- సూర్య వాస్తవం , డిసెంబర్ 10:** సమాజంలో మానవ హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై, ప్రతి పౌరుడిపై ఉందని, వాటిని తప్పక గౌరవించాలని పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి టి. జోష్ణ దేవి స్పష్టం చేశారు.బుధవారం నాడు జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లాలోని పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మానవ హక్కులు, మానవ మనుగడ, ప్రజల విషయాలపై విద్యార్థులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జడ్జి జోష్ణ దేవి మాట్లాడుతూ, 1948, డిసెంబర్ 10వ తేదీన ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రకటించిందని గుర్తుచేశారు. మానవ హక్కులు జాతి, మత, కుల, వర్గ, లింగ భేదాలు లేకుండా ప్రతి పౌరుడికి వర్తిస్తాయన్నారు.పౌర స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, వ్యక్తిగత గౌరవం వంటి అంశాలు సమాజంలో తగ్గిపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఈ హక్కులను పరిరక్షించుకోవాలని ఆమె సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో న్యాయవాదులు నాగభూషణ రెడ్డి, దామోదరాచారి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ కుటుంబానికి 786 సేవా సమితి ద్వారా ఆర్థిక సాయం

- త్రిమూర్తులు 786 రఫి. టిడిపి యువ నాయకులు నెలవల రాజేష్. ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్
- ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఆయనకు ఆయనే చాటి
- కులం మతం చూడని మనసున్న మనిషి 786 రఫి
- పార్టీలు చూడదు ప్రాంతాలు చూడదు ఆపదంటే చాలు ఆదుకునే గొప్ప మనసున్న వ్యక్తి





**నాయుడుపేట-సూర్య వాస్తవం, డిసెంబర్ 10:** నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని రజక కాలనీలో నివాసం ఉంటూ ఇటీవల బ్రెయిన్ ట్యూమర్‌తో మృతిచెందిన బాలాజీ కుటుంబానికి బుధవారం టీడీపీ నాయకులు నెలవల రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్‌లు అండగా నిలిచారు. బాలాజీ తల్లి లీలమ్మ, సోదరి యమునలకు రూ.50వేల ఆర్థిక సహాయంతో పాటు నెల రోజులకు సరిపడ నిత్యవసర సరుకులను అందజేశారు. బాలాజీ బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్న సమయంలో రూ . 3 లక్షలకు వరకు సీఎం సహాయ నిధి ద్వారా అందించి ఉన్నారు. ఈ క్రమంలో బాలాజీ మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆసరాగా నిలిచేలా ఆర్థిక సహాయం అందించడంతో భవిష్యత్తులో ఏ అవసరం ఉన్న సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాలాజీ కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

### దీర్ఘకాలిక పన్ను బకాయిదారులకు

# రెడ్ నోటీసులు ఇవ్వండి

## - కమిషనర్ ఎన్. మౌర్య

**తిరుపతి-సూర్య వాస్తవం, డిసెంబర్ 10:** నగరంలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న పన్ను బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇచ్చి వసూలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య రెవిన్యూ అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లు తదితర అంశాలపై బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో రెవిన్యూ అధికారులు, సచివాలయ కార్యదర్శులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా వార్డుల పరిధిలో పన్నుల వసూళ్లపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పలు వార్డుల్లో దీర్ఘకాలింగా ఉన్న పెండింగ్లో ఉన్న వాటిని గుర్తించి రెడ్ నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అప్పటికి స్పందించని వారి కొళాయి, డ్రైనేజీ కనెక్షన్లు కట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు తమ వార్డుల పరిధిలో అన్ని తనిఖీ చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆస్తుల బకాయిలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆస్తి పన్నుతో పాటు అన్ని రకాల పన్నులు సకాలంలో వసూలు చేయాలని తెలిపారు. విధి నిర్వహణలో అందరూ సక్రమంగా ఉండాలని, ఎటువంటి సమస్యలు ఉన్నా పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని తెలిపారు. పన్నులు వసూళ్లలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వివిధ కార్యదర్శులు పాల్గొన్నారు.




### అవోపా ఆధ్వర్యంలో

# అభినందన కార్యక్రమం



**వేంపల్లె- సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** అవోపా ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ అన్నారు. శివదర్శనానంద స్పిరిచ్యువల్ ట్రస్ట్ వారిచే నిర్వహించిన భగవద్గీత పఠన పోటీల్లో వేంపల్లెకు చెందిన ఎస్.మధు కుమారుడు తారక్ నాథ్ గుప్తా జిల్లాస్థాయిలో అవార్డుతో పాటు ప్రశంస పత్రం పొందాడు. దీంతో బుధవారం అవోపా కార్యవర్గ సభ్యులు శాలువ కప్పి ఘనంగా సత్కరించి, అభినందించారు.

## మహమ్మద్ హాషింకు గౌరవ డాక్టరేట్



**రాయచోటి - సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణానికి చెందిన ప్రముఖ ఉర్దూ కవి,రాష్ట్ర జీవిత సాఫల్య పురస్కార గ్రహిత, షేక్ మహమ్మద్ హాషిం తలీఖ్ కు గ్లోబల్ హ్యూమెన్ పీస్ వర్చువల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక చేసింది. ఈనెల 13న చెన్నైలో ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేయనున్నారు. హాషిం చేసిన విద్యా, సాహిత్య, సామాజిక రంగాలలో విశిష్ట సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేయనున్నారు. 13న శనివారం చెన్నైలో జరగబోయే కార్యక్రమంలో జి.హెచ్.పి.యు చెన్నై యూనివర్సిటీ నుండి డాక్టరేట్ డిగ్రీని పొందనున్న హాషిం కు పలువురు ఉర్దూ, తెలుగు రచయితలు, టీచర్లు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా సాదిక్ భాష ఎంపిక



**కదిరి -సూర్య వాస్తవం, నవంబర్ 10 :** భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కేఎస్ సాదిక్ భాష ఎంపిక అయ్యారు, బుధవారం కదిరి లోని ఆయన నివాసంలో ఓ పత్రిక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ తనపై నమ్మకంగా ఉంచిన పదవిని శ్రద్ధలతో భావించి పార్టీకి మంచి పేరు తీసుకుని వచ్చే విధంగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు, రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా పరిష్కార మార్గానికి కృషి చేస్తానని తెలిపారు, నా ఎంపికకు కృషిచేసిన రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మాధవ్, రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర సంఘటన మంత్రివర్యులు మధు కర్ణి, కదిరి మాజీ శాసనసభ్యులు ఎమ్మెస్ పార్థసారథి, రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ భాష, బిజెపి రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సేవా తపస్వి, జిఎం శేఖర్, రాష్ట్ర యువ నాయకులు మిట్ట వంశి, ఇంచార్జ్ బాలకృష్ణ యాదవ్, రాష్ట్ర నాయకులు తలుపుల గంగాధర్, రోద్దం ఉత్తం రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు చంద్రమౌళి కి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

### ప్రజల ప్రాణ భద్రత కోసం...

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**- నాలుగవ పట్టణ ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 10:** అనంతపురం నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ప్రసాద్, సిబ్బంది తో కలిసి విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని ఏమాత్రం ఉపేక్షించడం లేదు....అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు, కళ్యాణదుర్గం బైపాస్ ప్రాంతంలో ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో నాల్గవ పట్టణ పోలీసు సిబ్బంది డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.మద్యం తాగి వాహనాలు నడిపే డ్రైవర్ల వల్ల సంభవించే ప్రమాదాలను నిరోధించేందుకు ఈ తనిఖీలు విస్తృతంగా చేపట్టి, అనుమానాస్పద వాహనాలను ఆపి బ్రీత్ అనలైజర్‌తో చెక్ చేసి, పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ప్రయాణికుల భద్రత కోసం ట్రాఫిక్ నియంత్రణను కూడా కట్టుదిట్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు రోజూ క్రమం తప్పకుండా కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.



# మహిళల భద్రతను శక్తి యాప్‌తో మరింత బలోపేతం

- డీఎస్పీ మహబూబ్ బాషా
- సవీరా నర్సింగ్ కళాశాలలో 'శక్తి' యాప్‌పై అవగాహన



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** మహిళల భద్రతను మరింత బలోపేతం చేయడానికి అనంతపురం జిల్లా పోలీస్ శాఖ విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో భాగంగా 'శక్తి' యాప్‌ను మహిళలకు రక్షణ కవచంగా పరిచయం చేస్తూ, ఆ యాప్ వినియోగం అత్యవసర సమయాల్లో ఎంత కీలకమో అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్. మహబూబ్ బాషా వివరించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు సవీరా నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన చైతన్య కార్యక్రమంలో డీఎస్పీ మహబూబ్ బాషా మహిళా భద్రతపై పలు విషయాలను విద్యార్థినులతో పంచుకున్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో 'శక్తి' యాప్ లోని ఎస్.ఓ.ఎస్ బటన్ లేదా డయల్ 112 ద్వారా ఇచ్చే సమాచారం 10 నిమిషాల్లో పోలీసులను ఘటనాస్థలానికి చేరవేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, మత్తు పదార్థాల అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నుంచి రక్షణ వంటి అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాల అనర్థాలు, చట్టపరమైన పరిణామాలు గురించి కూడా



ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు చిన్నారుల శారీరక-మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని, వారి విద్య, భవిష్యత్తు అవకాశాలు నశించే ప్రమాదం ఉందని డీఎస్పీ స్పష్టం చేశారు. బాల్యవివాహాల నిషేధ చట్టం ప్రకారం 18 ఏళ్ల లోపు అమ్మాయి, 21 ఏళ్ల లోపు అబ్బాయిని వివాహం చేయడం శిక్షార్హమని, అలాంటి ఘటనలను గుర్తిస్తే వెంటనే చైల్డ్‌లైన్ 1098 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థినులను కోరారు. సమాజం కలిసి ముందుకు వస్తేనే బాల్యవివాహాల వంటి సామాజిక దుష్ప్రవృత్తులను పూర్తిగా నిర్మూలించడం సాధ్యమని తెలిపారు. ఇందుకు తోడు అత్యవసర సమయంలో ఉపయోగపడే ప్రధాన హెల్ప్‌లైన్ నంబర్లను డీఎస్పీ గుర్తుచేశారు.

డయల్ 100 / 112 - అత్యవసర సహాయం. చైల్డ్‌లైన్ 1098 - పిల్లల రక్షణ. గృహ హింస - 181. మహిళల వేధింపులు - 1091, సైబర్ నేరాలు - 1930 (టోల్ ఫ్రీ). సైబర్ మిత్ర - ఆన్‌లైన్ సాయం. మహిళలు తమ భద్రతకు సంబంధించిన చట్టాలు, రక్షణ వనరులను తప్పనిసరిగా తెలుసుకోవాలని డీఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళల్లో స్వీయ భద్రతపై చైతన్యాన్ని పెంపొందించడం లక్ష్యమని తెలిపారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్సై రవీంద్రబాబు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం ఏపీ మోడల్ స్కూల్లో క్రైమ్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 9,10, ఇంటర్మీడియట్ లో విద్యార్థి మత్తు పానీయాలకు అలవాటు పడితే జీవితము సర్వనాశనం అవుతుందన్నారు. తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను చదివించుకోవాలని ఎంతో తపన పడుతూ ఉంటారని విద్యార్థులు మాత్రం చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. చాలా మంది ఇంటర్మీడియట్ బాలికలు కళాశాలకు సకాలంలో వచ్చి చదువుకోవా లన్నారు. ఆటో డ్రైవర్లు ఆకతాయిలు మాటలకు దూరంగా ఉండాలన్నారు. కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు. అంతేకాకుండా చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేసుకుంటే చట్టరీత్యా నేరమన్నారు. సెల్ ఫోన్లు ఎక్కువగా ఉపయోగించడం ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ ఫేస్ బుక్ వీటికి దూరంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్ వల్ల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వరాల రమేష్ వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్ అధ్యాపకులు రాజశేఖర్ శివశంకర్ రెడ్డి నాగయ్య క్రైమ్ టీం పీరమ్మ గీత ,సాగర్ రెడ్డి,శంకర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## అరటి రైతు కుటుంబానికి అండగా ఎస్‌వికెఎన్ ఆర్గనైజేషన్

- రూ.50 వేలు ఆర్థిక సాయం అందించిన స్టీఫెన్ అనురాగ్, బోయ త్రిబువన్ తేజ



**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 10:** ఎస్‌వికెఎన్ ఆర్గనైజేషన్ ఆత్మహత్య చేసుకున్న అరటి రైతు కుటుంబానికి అండగా నిలబడింది.... అసలు వివరాల్లోకి వెళితే.... అనం తపురం జిల్లా పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన రైతు చిల్ల నాగ లింగయ్య ఈనెల 4వ తారీఖున ఆత్మహత్య చేసుకోవడం విధితమే. రైతు తనకున్న రెండు ఎకరాల పొలంతో పాటు గ్రామంలోని ఇతర రైతుల పొలాలను కౌలుకు తీసుకొని అరటి పంటను వేశారు. గత రెండు సంవత్సరాల నుంచి అరటి పంట ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లేక పోవడంతో ఆర్థికంగా నష్టపోవడం జరిగింది. పంట అవసరాల కోసం రైతుల దగ్గర తెచ్చిన డబ్బులు రైతులుకు తిరిగి చెల్లించలేక డబ్బులు ఇచ్చిన రైతులకు సమాధానం చెప్పలేక అనుకున్న రెండు ఎకరాల పొలంలోనే ఆత్మహత్య చేసుకోవడంతో పుట్లూరు మండలంలో కలకలం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్.వీ.కెన్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ స్టీఫెన్ అనురాగ్, వైస్ ప్రెసిడెంట్ బోయ త్రిభువన్ తేజ మరియు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కేశవ వాల్మీకి, జిల్లా అధ్యక్షులు బోయ మాధవయ్య, జిల్లా యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ వీర బ్రహ్మయ్య ఆ గ్రామాన్ని సందర్శించి రైతు కుటుంబానికి రూ.50వేలు ఆర్థిక సాయం అందించారు.

## ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

- యూటీఎఫ్ డిమాండ్



**కదిరి - సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు యుటిఎఫ్ కదిరి డివిజన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి బంగ్లా నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ ర్యాలీ జిల్లా కోశాధికారి డి శ్రీనివాసులు జిల్లా కార్యదర్శులు చెన్నూరు తాహేర్ వలి, సుబ్బారెడ్డి, జిల్లా నాయకులు మల్లికార్జున, ఆజం బాషా, సునీల్ కుమార్ సంతోష్ కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని సింగిల్ టీచర్ల సమస్యలు అయినటువంటి ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగినప్పుడు పాఠశాల మూసివేయడం విద్యార్థుల పైన ప్రభావం చూపుతుందని, ఆప్షనల్ హాలిడేస్ స్థానిక సెలవులు వాడుకునే వెసులుబాటు కల్పించి వారి మానసిక క్షోభను తగ్గించాలి. బదిలీ పొందిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో వెంటనే టెట్‌పై రివ్యూ పిటిషన్ వేయాలి. పార్లమెంటులో ఆర్టిఇ యాక్ట్‌ను అమెండ్మెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా 10వ తరగతి 100 రోజుల ప్రణాళికలో ఆదివారాలు, శనివారాలు, పండుగ దినాలను మినహాయించాలి. మూల్యాంకనం చేసి ప్రతిరోజు మార్కులు అప్లోడ్ చేయమనడం బాధాకరమని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు కార్యాచరణ తో ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ప్రాంతంలోని వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మధుసూదన్, రెడ్డి రాజేష్, రమణ నాయక్, ఖాదర్ బాషా, రవివర్ధన్ రెడ్డి, నజీర్, సుధాకర్, బ్రహ్మేంద్ర, ఖాజా మోహియోద్దీన్, మనోహర, జయశంకర్, నాగరాజు నాయక్, షరీఫ్, మంగమ్మ, సుబ్బయ్య, చంద్రశేఖర్, హనీఫ్, యుగంధర్, నారాయణ రెడ్డి, బాలాజీ నాయక్, షబ్బీర్, అరిపుల్ల, రియాజ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్ వస్తే వెంటనే పోలీసులను సంప్రదించండి



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ టీవీ కొండారెడ్డి పేర్కొన్నారు. సైబర్ నేరాలపై బుధవారం ఈడిగ లపల్లెల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి ఓటిపి వచ్చింది చెప్పండి అని అడిగితే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. అలాగే మీ ఆధార్ నెంబరు బ్యాంకు నెంబరు అడిగిన చెప్పొద్దని తెలియజేశారు. కోడి పందాలు జూదం ఆడిన వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. బాల్య వివాహాలపై ఐసిడిఎస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి వారికి న్యాయం చేయాలన్నారు. బాలికలు చదువుకునేటట్లు చూడాలన్నారు. కొత్తవారు ఎవరైనా గ్రామాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, ఎస్సై రవీంద్రబాబు, న్యాయవాది తుమ్మల వంశీకృష్ణ, గ్రామ నాయకులు బాబుల్ రెడ్డి, నందిని, గ్రీన్ అంబాసిడర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి

- తిరుపతి జిల్లా జడ్జి రామచంద్రుడు
- విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం - మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** పులివెందుల పట్టణంలోని ధ్యాన్చంద్ మైదానంలో టర్ఫ్ కోర్టులో జరుగుతున్న హాకీ మ్యాచ్లను తిరుపతి జిల్లా జడ్జి రామచంద్రుడు, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, హల్స్ కమిటీ డైరెక్టర్ మహబూబ్బాషాలు బుధవారం వారు తిలకించారు. ఈ సందర్భంగా ముందుగా హాకీ ప్లేయర్స్‌ను వారు పరిచయం చేసుకొని వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలో మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. ఈ మ్యాచ్లో గెలుపొందిన వారి ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అంతకు ముందుగా వారిని శ్రీకాంత్ రెడ్డి, రాగెస్ బాబు, ప్రవీణ్ కిరణ్, కొండారెడ్డి, విజయ ప్రతాప్ రెడ్డి లు వారిని దుష్యాల్వాలతో సత్కరించారు. బుధవారం జరిగిన మ్యాచ్లో క్వాటర్ ఫైనల్ కు చేరుకున్న టీంలు విశాఖపట్నం, నెల్లూరు, అనంతపురం ,చిత్తూరు, వెస్ట్ గోదావరి, శ్రీకాకుళం, కడప, ఈస్ట్ గోదావరి, జట్లు చేరుకున్నాయని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని పర్యవేక్షించిన జనసేన పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త





**వేంపల్లి- సూర్య వాస్తవం, డిసెంబర్ 10 :** వార్డెన్ మాణిక్యాలరావు హాస్టల్ పిల్లలకు సొంత డబ్బుల్లతో పాఠశాలకు పోవడానికి ఆటో ఏర్పాటు చేస్తున్నారని హాస్టల్‌లో పిల్లలకు తన సొంత డబ్బులతో అవసరమైన పుస్తకాలు, మరియు నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తున్నారని, పిల్లల మాటలలో తెల్సుకొని వారికీ చిరు సత్కారం చైయడం జరిగింది, జనసేన న్యాయంగా విధులు నిర్వహించే వారికీ, ప్రజలకు సేవ చేసే వారిని ఎప్పుడు ప్రోత్సహిస్తుందని, అలాగే అన్యాయాలకు పాల్పడె వారికి కఠిన చర్యలకు పూనుకుంటుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మరియు వసతి గృహాలలో పిల్లలకు అందే ఆహార మెనూ తప్పకుండా అనుసరించాలని, పిల్లలకు పౌష్టిక ఆహారం అందితేనే పాఠశాలలో చదువు పై శ్రద్ధ చూపుతారని, వేంపల్లె ప్రభుత్వ వసతి గృహం నుంచి భావి తరాల ఐ.ఏ.ఎస్ లుగా, ఐ.పి.స్‌లుగా తయారు కావాలని, వసతి గృహం లో ఉండి విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు వడ్డీస్తున్న అహారాన్ని పర్యవేక్షచించారు. పిల్లలు, వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పిల్లల్లుకు ఆటవస్తువులు కూడా ప్రభుత్వం నుండి అందయాన్ని, పిల్లలు ఆటలపై కూడా ప్రతేక శ్రద్ద చూపుతున్నారని సమన్వయకర్తతో తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మళ్ళీ, ఇడుపులపాయ జయచంద్ర, యూత్ లీడర్ దేవా, శ్యాం, నాగేంద్ర పాల్గొన్నారు.

## ఖబర్దార్ అల్లరి మూకల్లారా....!!

- అంబులెన్స్ డ్రైవర్ల పేరుతో గొడవలు సృష్టిస్తే ఊరుకునేది లేదు : ఏఐటీయూసీ





**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 10:** గత కొన్ని సంవత్సరాలుగా అనంతపురం ప్రభుత్వ హాస్పిటల్ మెయిన్ గేట్ ముందర అనేకమంది కుటుంబ పోషణ కోసం అంబులెన్స్ డ్రైవర్లుగా జీవనం సాగిస్తున్నారు. అందుకోసమే అంబేద్కర్ అంబులెన్స్ డ్రైవర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఏ.ఐ.టీ.యూ.సీ బోర్డు దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా.. ఏఐటీ యూసీ నగర కార్యదర్శి వి.కృష్ణుడు, నగర అధ్యక్షులు జి చిరంజీవి మాట్లాడుతూ.... గత కొన్ని రోజులుగా కొంతమంది వ్యక్తులు కార్మికులకు న్యాయం చేస్తామని పేరుతో దందా నిర్వహిస్తుంటే కొంతమంది వ్యక్తులు చేసే పనులు సరిపోక అంబులెన్స్ డ్రైవర్ యూనియన్ కొంతమంది వ్యక్తులు ఏఐటీయూసీ యూనియన్ లో చేరడం జరిగింది. చేరిన తర్వాత ఇక్కడ సానుకూలంగా,శాంతియుతంగా అక్కడున్న కొంతమందితో చర్చలు జరిపి సీరియల్ జాగ్రత్తగా మీరు పనులు చేసుకోండి అందరు కలిసి, భారత రాజ్యాంగంలో ఎవరు ఏ సంఘంలో అయినా ఉండొచ్చు, మీరు ఎవరికీ అడ్డు చెప్పకండి, సీరియల్ విషయానికొస్తే మీదొక సీరియల్ మాదొక యూనియన్ బండి సీరియల్‌లో వెళుతుంది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )